నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం డిసెంబర్ 20, 2023 www.navatelangana.com

గోవర్ధన్ రెడ్డిని పరామర్శించిన ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని రాగన్నగూడెం గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి ఇటీవల మరణించారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం బా ధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి నా అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నా కుటుంబ సభ్యులతో సమానం అన్నారు. ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చిన వెన్నంటే ఉండి ఆదుకుంటా అని హామీ ఇచ్చారు. ఆమెతో పాటు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఎద్దుల బండిపై ఉపాధ్యాయుల ఊరేగింపు, వీడ్కోలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

రేపటి పౌరుల భవితవ్యాలను రేయింబవళ్ళు తీర్చిదిద్దుతూ నడిచే సమాజ గమనానికి ఉపాధ్యాయులు రథసారథులై నిలుస్తారని మొగిలిచర్ల ఎస్ఎంసీ చైర్మన్ మద్దెల నర్సింగరావు అన్నారు. 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచర్ల జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన పాక రమేష్‌బాబు బదిలీపై, కొండేటి ప్రభాకర్ పదోన్నతిపై వెళుతుండగా ఉపాధ్యాయురాలు అనిత అధ్యక్షత న మంగళవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఆడెపు శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొంగల రమేష్‌లతో కలిసి గ్రామ విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ మద్దెల నర్సింగరావు ఉపాధ్యాయులను గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు రమేష్ బాబు, ప్రభాకర్‌లను ఎడ్ల బండిపై ఊరేగింపుగా తీసుకెళ్లి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తానం మనోహర్, ఆడెపు రమేష్, సుమాదేవి, వేణుగోపాల్, సోమయ్య రాధా,యాదగిరి, రఘువీర్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పకడ్బంధీగా రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

భారత ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం స్పెషల్ సమ్మరీ రివిజన్ ముసాయిదా ప్రకారం ఓటర్ల జాబి తాను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ఓటరు నమోదుపై జిల్లాలోని నర్సంపేట, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 20 నుండి జనవరి 5,2024 వరకు ప్రీ రివిజన్ ఆక్టివిటీస్ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి 6న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందని, జనవరి 6 నుండి 22 వరకు క్లైమ్స్ అబ్జెక్షన్ స్వీకరణ, జిల్లాలోని 18 ఏళ్ళు నిండిన యువ ఓటర్లు ఫామ్ 6 ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు.ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రచురించబడుతుందని, దీనికి ముందు ఫామ్-7, 8ద్వారా మార్పులు, చేర్పులు చేయాలని, అనంతరం ఫైనల్ పబ్లికేషన్ ఫిబ్రవరి 8న ఉన్నందున, ఫైనల్ పబ్లికేషన్‌లో ఎలాంటి మార్పులు, చేర్పులు లేకుండా చూడాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజక వర్గాల్లోఫామ్ 6,ఫామ్ 7, ఫామ్ 8,ఫామ్ 6ఎ- పెండింగ్‌లను త్వరితంగా పరిష్కరించాలని అన్నారు. ఒకే కాంప్లెక్స్‌లో రెండు పోలింగ్ బూత్‌లు ఉంటే వాటిని వేర్వేరుగా ఉండేలా చూడాలని కలెక్టర్ అన్నారు. పీడబ్ల్యూడీ ఓటర్ల మార్కింగ్ తప్పనిసరి చేయాలని కలెక్టర్ అన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని, ఫామ్స్ డిస్పోజల్ ఎప్పటికప్పుడు చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో నియోజక వర్గాల వారీగా మొత్తం ఫామ్స్ 16,912, డిస్పోజల్ ఫామ్స్ 13,326, పెండింగ్ ఫామ్స్ 3,467 ఉన్నా యని వాటిని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, వరంగల్ ఆర్డీవో వాసు చంద్ర నర్సంపేట ఆర్డిఓ కృష్ణవేణి, ఎలక్షన్ సూపరింటెండెంట్ విశ్వనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'రూర్బన్' పనులను వేగంగా పూర్తి చేయాలి

రూర్బన్ పథకం ద్వారా కేటాయించిన పనులను శీఘ్రగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో రూర్బన్ పథకం కింద చేపట్టిన వివిధ రకాల అభివృద్ది పనులపై పనుల ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూర్బన్ స్కీం జిల్లాలోని పర్వతగిరి క్లస్టర్ రూర్బన్‌లో శ్యామ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ కింద పర్వతగిరి క్లస్టర్‌లో రూ.30 కోట్లతో 95 పనులు చేపట్టగా రూ 3.92 కోట్ల వ్యయంతో 26 అభివద్ధి పనులు పూర్తయ్యాయని, మరో 35 అభివద్ధి పనులు వివిధ పురోగ దశల్లో ఉన్నాయని, ఇంకను చేపట్టని 34 పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, కిచెన్ షేడ్స్, పంచాయతీ భవనముల నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్, లైబ్రరీ, విలేజ్ హాట్, హస్తకళాకారులు, చిన్నతరహా పారి శ్రామిక వేత్తలకు సమీకత గ్రామీణ మార్కెటింగ్ స్వర్గధామం పనులు పూర్తయ్యాయని, కొంకపాక గ్రామంలో మిల్లెట్ డీహస్కింగ్ యూనిట్, చింతనెక్కొండ,ఏనుగల్లు, గోపనపల్లెలో కూరగాయల పంటలు, ఏనుగల్లులో జంతు ఆరోగ్య కేంద్రం, ఏనుగల్లులో 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ పనులు, పర్వతగిరిలో రూ.60 లక్షల పెట్టుబడితో షాపింగ్ కాంప్లెక్స్, లైబ్రరీ, విలేజ్ హాట్ పనులు కొనసాగుతున్నాయని అన్నారు.

పర్వతగిరి గ్రామంలో రూ.2.60 కోట్లతో 3 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో వ్యవసాయ గోదాం, రూ.2 కోట్లతో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు వేగ వంతంగా పూర్తి చేయాలన్నారు. పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎం.సంపత్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి, ఈఈ ఇరిగేషన్ రాజు, ఈఈ ఈడబ్ల్యూకుమార్, ఈఈ పీఆర్ ఇజ్జగిరి, జిల్లా ఉద్యానవనాలు అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో సమస్యలు పరిష్కరించండి

- బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

నీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలు ఎప్పటికపుడు పరిష్కరించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) లోని సమావేశ మందిరంలో ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు, సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ తగుసూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా ఇంజనీరింగ్ విభాగం పబ్లిక్ హెల్త్ విభాగాలు సమన్వయంతో పనిచేసి నీటిసరఫరాలో ఎదురవుతున్న సమస్య లను అరికట్టాలని, బల్దియా వ్యాప్తంగా ఉన్న డబుల్ నల్లా కనెక్షన్లను, ఏఈలు డివిజన్ల వారిగా గుర్తించాలని, ఇదే క్రమంలో రెవెన్యూ పెంపుపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడిని నివారించడానికి ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా సమాయత్తం కావాలని, నీటివృథాను అరికట్టడానికి ప్రస్తుతం చేపడుతున్న చర్యలకుతోడు అదనంగా చేపట్టి సమర్థవంతంగా నిర్వహించడానికి సలహాలు అందించాలని, త్వరలో మరో మారు సమావేశం నిర్వహించడం జరుగుతుందని, నీటి సరఫరా తీరుకు సంబంధించిన సమగ్ర సమాచారంతో హాజరు కావాలని ఈ సందర్భంగా కమీషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో స్పెషల్ కన్సల్టెంట్ రవి, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు శ్రీనివాస్, రాజయ్య, శ్రీనివాసరావు, పబ్లిక్‌హెల్త్ ఈఈ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో నేడు సి ఎస్ సి,హెల్త్ కేర్ అండ్ వెల్‌నెస్ సర్వీస్‌లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో నిర్వహించనున్న ఉచిత ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ పంజా మహేష్ కోరారు. గ్రామంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నేడు బుధవారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రక్త, మూత్ర, కంటి, వినికిడి,గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని లేబర్ కార్డు వున్న ప్రతి ఒక్కరూ, లేబర్‌కార్డు, ఆధార్ కార్డు తీసుకొని జీపీ వద్దకు వచ్చి ఉచిత పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.

ఆర్టీసి ప్రయాణంపై అపోహలు వద్దు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఎన్నికల ముందు తీసుకున్న ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తోందని, అధికారం లోకి వచ్చిన తొలిరోజునే సామాన్య,పేద మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడంతోనే మహిళల్లో ఆనందం వెల్లివిరిసిందని సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ కట్టా శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ ఆస్తులను కాపాడడంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్మికుల విజ్ఞప్తి చేశారు. గతంలో వేలం వేసిన ఆస్తులను వెలికి తీసి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని, ఆటో కార్మికులకు ఆదుకునే విధంగా ఉద్యోగులను మినహాయించాలన్నారు.

బాధితుడికి చరవాణి అందజేత

నవతెలంగాణ-మట్టెవాడ



చరవాణి పోగొట్టుకున్న బాధితునికి పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా లోకేషన్ ట్రేస్ చేసి చరవాణిని అందజేశారు. వరంగల్ పోలీస్ డివిజన్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెలలో ఖమ్మం ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఫారు మొబైల్ పోగొట్టుకొని పోలీసులను సంప్రదించగా మట్టెవాడ పోలీసులు సిఐఆర్ పోర్టల్ ద్వారా చరవాణిని కనుక్కొని మంగళవారం మట్టేవాడ పోలీస్‌స్టేషన్‌లో సెంట్రల్ జోన్ డిసిపి బారీ చేతుల మీదుగా బాధితునికి చరవాణి అందజేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడు తూ గతంలో కూడా 52 మొ బైల్స్‌ని ట్రేస్‌చేసి బాధితులకు ఇవ్వటం జరిగిందన్నారు. డివిజ న్‌లోని ప్రజలు చరవాణిమి స్సింగ్‌ల పట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ఏదైనా సందర్భాలలో మొబైల్ ఫోన్స్ పోయినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ వచ్చి సంప్రదించాలన్నారు. ఆయనతోపాటు మట్టవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్సైలు కుమార్, నవీన్, కోమిరెల్లి, పోలీస్ సిబ్బందిలు పాల్గొన్నారు.

సమన్వయంతో పల్లెలను ప్రగతి పథంలో నడిపించాలి

- క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీని అధికారులు పరిశీలించాలి
- బడుగులకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఒక వరం
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పల్లెలను ప్రగతి పథంలో నడిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన 14వ విడత సామాజిక తనిఖీ 2021 నవంబర్ 1 నుండి 2023 మార్చి 31 వరకు చేపట్టిన పనులపై ప్రజా వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీని పరిశీలించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలకు ఉపాధిహామీ పథకం ఒక వరం వంటిదని తెలిపారు. వందరోజులపాటు ఉపాధి అవకాశం కల్పించడం ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. 43 అంశాలపై ఆడిట్ జరుగుతుండగా వివరాలను పరిశీలించారు. ఇదే కాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ప్రజా సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేసే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సంపత్ రావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగుకుమార్, ఎంపీడీఓ కిషన్, ఎంపిఓ రాంమ్మోహన్, తహశీల్దార్ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఏపీవో, శాట్ ప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

లీడ్ గ్రంథాలయ సేవలు స్ఫూర్తిదాయకం

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

లీడ్ గ్రంథాలయ సేవ లు స్ఫూర్తివంతంగా కొనసాగడం అభినందనీయమని ఎ మ్మెల్యే దొంతి మాధవరెడ్డి అ న్నారు. మంగళవారం పట్టణంలో లీడ్ గ్రంథాలయ తృతీ య వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరైయ్యారు.గ్రంథాలయంలోని పుస్తకాలను పరిశీలించి నిర్వహణ తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కేక్‌కట్ చేసి మాట్లాడుతూ లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న గ్రం థాలయ సేవలు రెండుతెలుగు రాష్ట్రాల పాఠకులకు స్ఫూర్తినివ్వడం గర్వం గా ఉందన్నారు. గ్రంథాలయాలు జ్ఞానోదాయాన్ని పెంపొందిస్తాయని మ రింతగా ఈ సేవలు విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంత విద్యాభివృ ద్ధికి ఫౌండేషన్ నిర్వాహకులు కాసుల రవికుమార్, శోభరాణి దంపతులను అభినందించారు.గ్రామీణ గ్రంథాలయ అభివృద్ధికై తనవంతు సహకారం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, అయూబ్ ఖాన్, ముస్తాఫా, ఉపాధ్యాయులు, టీఎన్‌జీవోలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా బ్యాంకు ఆర్థిక పురోభివృద్ధి అభినందనీయం

పాకాల మహిళా బ్యాంకు ఆర్థిక పురోభివృద్ధి దిశలో కొనసాగడం అభినందనీయమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం ఆర్ అండ్‌బీ గెస్టు హౌజ్‌లో ఎమ్మెల్యేను పాకాల మహిళా బ్యాంకు పాలకవర్గం కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంకు ఆర్థిక పురోగతిని వివరించారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి పాలకవర్గం చేపట్టినకార్యక్రమాలు ఆదర్శవంతమని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధ్యక్షురాలు పెండె రాజేశ్వరి, కార్యదర్శి ఇమ్మడి పద్మ, పాలకవర్గ సభ్యులు గొర్రె రాధ,శ్రీదేవి, వనజ, కీసరి విజయ, అకౌంటెంట్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలి : ఎమ్మెల్యే నాయిని

- కుడా, మున్సిపల్, స్మార్ట్ సిటీ పథకాల అభివృద్ధి పనులపై సమీక్ష



నవతెలంగాణ-వరంగల్

పలుపథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ సమావేశ మందిరంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి మున్సిపల్, కుడా, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో సమ న్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కుడా జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ, జనరల్ ఫండ్ తదితర పథకాల కింద కొనసాగుతున్న చేపట్టబోయే అభివృద్ధి పనుల పై సమీక్షించి ఆయా పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి మాడవీధుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొని ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, భీమ్‌రావు, సెక్రటరీ మురళి, జీడబ్ల్యూఎంసీ ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కష్టారావు, సిటీ ప్లానర్ వెంకన్న, ఆర్డీవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాహస శిక్షణ శిబిరానికి కిట్స్ విద్యార్థిని ఎంపిక



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బిటెక్ ఫైనల్ ఇయర్ ఐటీ విద్యార్థిని అర్కటి కావేరి జాతీయ సాహస శిక్షణ శిబిరానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా ఎంపికైనట్లు కిట్స్ ప్రిన్సిపాల్ కె.అశోకొరెడ్డి తెలిపారు. కిట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమెను సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అర్కటి కావేరి హిమాచల్ ప్రదేశ్ ధర్మశాలలోని ఏబీవీఐఎంఏఎస్‌లో 2023 డిసెంబర్ 23 నుంచి 2024 జనవరి 1వ తేదీ వరకు 10రోజుల పాటు జరగనున్న జాతీయ సాహస శిక్షణ శిబిరానికి ఎంపికైనట్లు తెలిపారు. ఇది అటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్ ధర్మశాల ద్వారా జాతీయ శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు. సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వారి వ్యక్తిత్వం, స్వభావాన్ని అభివృద్ధి చేయడం కిట్స్ వరంగల్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మెరుగైన సమాజాన్ని సష్టించడంలో ఇటువంటి కార్యక్రమాలు సహాయపడటమే కాకుండా యువ మనస్సులను రూపొందించడంలో, అభివద్ధిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్టూడెంట్ అఫైర్స్ డీన్, ప్రొఫెసర్ వి.శంకర్, అసోసియేట్ డీన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.నరసింహారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ సిహెచ్.సతీష్ చంద్ర, ఫిజికల్ సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి,అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ క్లబ్ సంయుక్త కార్యదర్శి సిద్ధార్థయాదవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివనగర్ లో పెన్షనర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ఆల్ పెన్షన ర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం శివనగర్ లో కృష్ణమూర్తి అధ్యక్షతన పెన్షనర్స్ డే వే డుకలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భం గా కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిటిఓ ఎస్ టి ఓ లను సన్మానించా రు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ జిల్లా అధ్యక్షుడు తుమ్మ వీరయ్య ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ప్రతినిధులు దశరథం, సారంగపాణి, కపారాణి, తదితరులు పాల్గొన్నారు.



అబార్షన్ కేసులో ఆర్క ఆసుపత్రిపై కేసు నమోదు

నవతెలంగాణ-మట్టెవాడ

నవంబర్ 3వ తేదీన ఎల్బీనగర్ కు చెందిన ఎస్.కె.ఆఫ్రిన్ అనే వివాహితకు అబార్షన్ చేసిన కేసులో ఆర్క ఆసుపత్రిపై కేసు నమోదు చేసినట్లు మట్టెవాడ ఎస్ఐ నవీన్ మంగళవారం తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఐపీసీ సెక్షన్ 338 నమోదు చేసినట్లు వివరాలు వెల్లడించారు. గోపాలస్వామి గుడికి ఎదురుగా నున్న ఆర్క ఆసుపత్రిలో గత నెలలో ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఆఫ్రిన్ తన భర్త యాకూబ్ దంపతులకు ఇద్దరు సంతానంలో ఒక బాబు, పాప కలిగి ఉండగా మూడవ కాన్పు అయ్యింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో మూడవ సంతానం వద్దనుకున్న దంపతులు ఇరువురి సమ్మతితో ఆర్క ఆసుపత్రిలో డాక్టర్ శార్వానిని సంప్రదించారు. పిసిపిఎన్డిటి నిబంధనలను తుంగల తొక్కుతూ డాక్టర్ బాధితురాలికి అబార్షన్ నవంబర్ 3న నిర్వహించి పంపించింది.

బాధితురాలికి అబార్షన్ అయినప్పటికీ తీవ్రంగా కడుపునొప్పి వస్తుండడంతో తిరిగి డాక్టర్ శార్వా ణిని సంప్రదించగా మరల స్కానింగ్ చేసిన వైద్యురాలు పిండానికి సంబం ధించిన అవయవాలు గర్భాశయంలో ఉన్నాయని అవి తీసివేయడం తనతో కాదని బాధితురాలి భర్తకు చెప్పి పంపించడంతో కాశిబుగ్గలో వేరే ఆసు పత్రిలో చికిత్స నిర్వహించినప్పటికీ బాధితురాలికి తీవ్రంగా కడుపునొప్పి కావడంతో పాటు తీవ్ర రక్తస్రావమవుతూ ప్రాణాపాయ స్థితిలోకి రోగి వెళ్తుండడంతో కాశిబుగ్గ ఆసుపత్రి వారు హైదరాబాద్‌కి వెళ్లాల్సిందిగా సూచించారు. దీనిపై ఆర్క ఆసుపత్రిలో చెప్పగా నాకేం సంబంధం లేదు మీ ఇష్టం ఉన్నచోటికి వెళ్ళండి మీకు మాకు సంబంధం లేదని బాధితురాలి భర్తతో ఆస్పత్రి వైద్యులు బెదిరించడంతో దిక్కులేని పరిస్థితిలో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది.

ఈ మేరకు పోలీసులు ప్రాథమిక విచారణ చేసిన అనంతరం బుధవారం కేసు నమోదు చేసి మెడికల్ బోర్డుకు సిఫార్సును పంపించారు.

బాధితులకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన బాసాని లక్ష్మీ ఇటీవల అనారోగ్యం తో మతి చెందగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూసం రాంచందర్, నాయకులు కలిసి బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోకల శంకర్, బాసాని శ్రీనివాస్, బాసాని అశోక్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ అంధుల నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మహేందర్



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలోని వికలాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ అంధుల నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ మహేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ మంగళవారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన అంధు నిరుద్యోగుల సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్లు చెప్పారు. ఆరేళ్లుగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీతోపాటు అంధులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో రిజర్వేషన్లు కల్పించాలని, స్వయం సహాయక పొదుపు సంఘాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కంప్యూటర్ ఏర్పాటు చేయాలని కోరారు. పోటీ పరీక్షల శిక్షణతో పాటు సమస్యలు పరిష్కరించి ఉచిత న్యాయసలహాల అవకాశం కల్పించాలన్నారు. ఈ సమా వేశంలో ప్రధానకార్యదర్శి వీరన్న ,శ్రీకాంత్, నరేష్ ,అశ్విని, కిషన్, కుమార్, సౌమ్య, సరిత, మౌనిక, దిలీప్ పాల్గొన్నారు.

బాప్టిస్ట్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో నాయిని



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పట్టణం డీమార్ట్ పక్కన గల కర్మెల్ బాపిస్ట్ చర్చ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుస్తూ శాంతి కొరకు పాటుపడాలన్నారు. స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, నాయకులు రమాకాంత్ రెడ్డి, ఆర్చ్ బిషప్ జాన్ మార్కండేయ, పాస్టర్ నల్ల డేవిడ్, సాంబయ్య,మార్క్ పీటర్, కనకం కరుణాకర్, శ్రావణ్ కుమార్, బాబు, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

హంటర్ రోడ్డులో అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ హంటర్‌రోడ్డులో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరఢా ఝులిపించారు. 'హంటర్ రోడ్ లో భూ కబ్జాదారుల హల్‌చల్' అనే కథనాన్ని ఈనెల 8న 'నవతెలంగాణ' దినపత్రికలో ప్రచురితం కావడంతో మున్సిపల్, కుడా ఆధికారులు వేగంగా స్పందించారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ హంటర్ రోడ్‌లోని జేఎస్‌ఎం స్కూల్ పక్కన విలువైన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 964 లో గల అక్రమ నిర్మాణాలను మంగళవారం తెల్లవారుజామున హనుమకొండ తహశీల్దార్ కొలువుల విజయకుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఏసీపీ కలియుద్దీన్, టీపీఎస్ సుమనవాణి ఆధ్వర్యంలో డీఆర్ఎఫ్ బందం నేలమట్టం చేశారు. గత నవంబర్ చివరి వారంలో అధికారులందరూ ఎన్నికల నిర్వహణలో బిజీగా ఉండడంతో ఇదే అదనగా భావించిన కొందరు ఇక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఇది గమనించిన స్థానికులు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఈనెల8న మున్సిపల్ అధికారులు తమ సిబ్బందితో అక్రమ నిర్మాణాలు తొలగించడానికి రావడంతో వారిపై అక్రమ నిర్మాణదారులు విచక్షణారహితంగా పరుశపదజాలంతో దుర్భాషలాడుతూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడతామని బెదిరింపులకు దిగారు. దీంతో వారికి కొందరు రాజకీయ నాయకులు కూడా మద్దతు ప్రకటించడంతో చేసేదేమీ లేక అధికారులు వెనుతిరిగి వెళ్లి పోయారు.

- 'నవతెలంగాణ' ఎఫెక్ట్

'నవతెలంగాణ ఎఫెక్ట్'...

ఈ సంఘటనను 'నవతెలంగాణ' దినపత్రిక ఆరోజే ప్రకటించింది. దీనిపై స్పందించిన అధికారులు ప్రధానంగా గ్రేటర్ మున్సిపల్ కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్ ప్రత్యేక దృష్టిసారించి టీపీఎస్ సుమనవాణి చే విచారణ చేపట్టారు.

అయితే హనుమకొండ తహశీల్దార్ విజయ్ కుమార్ 964 సర్వేనెంబర్ భూమినికు డాకు అప్పగించామని చెప్పడంతో మున్సిపల్ అధికారులు కుడా అధికారులను సంప్రదించి సమన్వయంతో వ్యూహాత్మకంగా శనివారం తెల్లవారుజామున మున్సిపల్ కుడా అధికారులు రెండు జెసిబి లతో అక్రమ నిర్మాణాలను తొలగించారు.

అక్రమ నిర్మాణాలను సహించేది లేదు :

జి.రవీందర్, జీడబ్ల్యుఎంసీ డిప్యూటీ కమిషనర్



నగరంలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదు ప్రభుత్వ భూముల లో లేదా ప్రైవేట్ భూముల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటాం. నగర ప్రజలు కూడా అక్రమ నిర్మాణాలు చేపడితే వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని డీసీ రవీందర్ కోరారు.

వామ్మో... చలి...



నవతెలంగాణ-పరకాల

రోజు రోజుకి చలిఎక్కువ కావడంతో ఉష్ణోగ్రతలు పడిపోయిన సాయంత్రం 6 గం ట లైతే చలిగాలులు వీస్తుండడంతో గుండెనే చలిని తట్టుకోలేక మెకానిక్‌లు సైతం చలిమంటలు పెట్టుకొని వారి పనులు చేసుకుంటున్నారు. రోజురోజుకీ ఉష్ణోగ్రతలు తగ్గడంతో చలి తీవ్రత ఎ క్కువ అవుతూ ఉదయం ఏడైనా ప్రజలు ఇళ్ల నుండి బయటికి రాలేక పోతున్నారు. విద్యార్థులు బడికి వెళ్లాలంటే చలికి వణుకుతున్న సంఘ టనలు లేకపోలేదు.ఉద్యోగస్తులు సైతం వామ్మో ...చలి పులి ...భరిం చలేమంటూ ఎన్నికాఫీలు, టీలుతాగినా వేడెక్కని చలితీవ్రతతో ప్రజలు రగ్గులు, మఫ్లర్లు, దుప్పట్లతో ఒళ్లంతా కప్పుకున్నా చల్లితో వణుకుతున్న తీరు వర్ణించ లేమ్.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రామరం శివాని జూనియర్ కాలేజీ వద్ద రోడ్డు ప్రమాదంలో బండెల శ్రీనివాస్ అనే వ్యక్తిమృతి చెం దాడు. కాకతీయ యూనివ ర్సిటీ ఇన్స్పెక్టర్ అబ్బయ్య కథనం ప్రకారం బండెల శ్రీనివాస్ అతని అన్న బండెల సాంబయ్యలు ఇద్దరు అన్నదమ్ములు. ముస్త్యాలపల్లి నడికూడా నుండి హైదరాబాద్ వెళ్లడం కోసం కాజీపేట్ వరకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ముందుగా వెళుతున్న ఆటోను నడుపుతున్న వ్యక్తి నిర్లక్ష్యంగా సడన్ బ్రేక్ వేయడంతో ఆటో వెనక వస్తున్న బండెల శ్రీనివాస్ ఆటోకు తగిలి కిందపడడంతో వెంటనే అతని తల పగిలి తీవ్ర రక్తస్రావం కావడంతో ముందుగా ఎంజీఎం వరంగల్ అక్కడినుండి గాంధీ ఆసుపత్రి హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించాడు. మతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకి కాకతీయ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా కాకతీయ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపట్ల జాగ్రత్తగా ఉండాలని బైక్ మీద వెళ్ళేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

అంత్యక్రియలకు వెళ్లి అనంత లోకాలకు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని గోపనపల్లికి చెందిన నాంపెల్లి రమ ఆమె భర్త మల్లే శం సంగెం మండలం గవిచర్ల లో మంగళవారం తమ బంధువు అంత్యక్రియలకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో గవిచర్ల గ్రామానికి సమీపంలో ద్విచవాహనాన్ని వెనుకనుండి వస్తున్న టిప్పర్ ఢీకొట్టడంతో నాంపెల్లి రమ అక్కడిక్కడే మృతి చెందింది. భర్త మల్లేశం కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఆసుపత్రి కి తరలించారు.మతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ దుర్ఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

అసెంబ్లీ స్పీకర్‌కు పద్మ శుభాకాంక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

అసెంబ్లీ స్పీకర్ గా నూతనంగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్ ను బుధవారం కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజక వర్గం మహిళా సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- హనుమకొండ డీసీవో డి.ఉమామహేశ్వరీ

నవతెలంగాణ-కాజీపేట

ఉమ్మడి వరంగల్ జిల్లాలోనీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కొరకు అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని హన్మకొండ జిల్లా సమన్వయ అధికారిని డి. ఉమామహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 18 నుండి 2024 జనవరి 6 వరకు విద్యార్థులు రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2023-24లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవలని, గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందన్నారు.గురుకుల పాఠశాలలో సీటు సాధించుటకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

24న రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలు



నవతెలంగాణ-హన్మకొండ

ఈనెల 24వ తేదీన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలు జరుగుతాయని శార్ప్ కిడ్స్ అబాక సంస్థ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం వారు వరంగల్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. ప్రతి సంవత్సరం స్థానిక రాష్ట్రీయ అంతర్ రాష్ట్రీయ పోటీలు జరుగుతాయని ఈ సంవత్సరం 11వ అంతరాష్ట్రీయ పోటీలు వరంగల్లో జరుగుతాయని ఈపోటీలకు విద్యార్థులు కరీంనగర్ హైదరాబాద్, నల్గొండ, ఇతర ప్రాంతాల నుంచి వరంగల్ కు వస్తారని ఈ పోటీలు 13 లెవెల్స్ లో జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలు గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం అనగా అన్ని లెవెల్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహించబడతాయని ఉదయాన్నే పోటీలు నిర్వహించి సాయంత్రం విజేతలకు బహుమతులు ప్రయాణం చేస్తామని తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా గడ్డం దామోదర్ టీసీ చైతన్య డ్రీం యూనివర్సిటీ, రంగయ్య నాయుడు అసిస్టెంట్ డైరెక్టర్, శ్రీమతి కష్ణవేణి ఆర్య ఫార్మసీ ప్రొఫెసర్, కే యూ సి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో నిర్వాహకులు నలిని, ప్రమిత ,రజిత, సుధీర్ కుమార్, జగన్మోహన్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



నవతెలంగాణ-పరకాల

ఇటీవల అనారోగ్యం, వివిధ కారణాలతో చనిపోయిన మతుల కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. మండలంలోని నాగారానికి చెందిన కంచ రవీందర్ కుమారుడు కష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి సంతాపాన్ని తెలిపి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు. అనంతరం గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన అర్సనపల్లి సమ్మక్క ,ఐలి రవీందర్ గౌడ్, చిట్టి రెడ్డి కలింగారెడ్డిల కుటుంబ సభ్యులను, లక్ష్మీపురంలో మార్క బిక్షపతి గౌడ్, పల్లబైన సారమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి మతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ పరామర్శలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

లోక రక్షకుడు ఏసుక్రీస్తు



నవతెలంగాణ-పరకాల

సమస్త లోక రక్షకుడు ఏసుక్రీస్తు అని ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ అన్నారు .మంగళవారం చిన్నారి బాల యేసు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని జ్యోతి మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో ఎస్ సిస్టర్స్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించగా ముఖ్య అతిథిగా ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి బాల యేసుని జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ ఏర్పాటు చేసి కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్త లోకానికి ఏసు రక్షకుడని మనమంతా వారి సన్నిధిలో ఉంటూ సుఖ సంతోషాలు వెరజల్లెల చూసుకుంటాడన్నారు. మన దగ్గర ఉన్నది పదిమందికి పంచి పెట్టాలని, ఎప్పుడు మంచి పనిలో ముందుండాలని, సుఖసంతోషాలను సమానంగా స్వీకరిస్తూ మానసిక స్థైర్యాన్ని కలిగిఉండాలన్నారు. అనంతరం మానసిక వికలాంగ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో సిస్టర్ మేరియా, సిస్టర్ లిడియా, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

22న అగ్రంపహాడ్ జాతర వేలం పాటలు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని అగ్రంపాహడ్ సమ్మక్క సారలమ్మ జాతర వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు జాతర కార్యనిర్వహణ అధికారి శేషగిరి తెలిపారు. ఫిబ్రవరి. 21వ తేదీ నుండి నిర్వహించబడే సమ్మక్క-సారలమ్మ జాతరలో బెల్లం కొబ్బరికాయల అమ్ముకునే హక్కు వేలం పాటకు రూ.1లక్ష ధరవతూ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చునన్నారు. అలాగే కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు రూ.50వేల ధరావత్‌తో, పుట్టువెంట్రుకలు పోగు చేసుకునేందుకు రూ.1లక్ష ధరావతు, అలాగే పులిహోరా, లడ్డు అమ్ముకునేందుకు రూ.50వేలు, సైకిల్ స్టాండ్ కు రూ.20వేలు, పేలాలు, పుట్నాలు అమ్ముకునేందుకు రూ.10వేల ధరావతు చెల్లించి ఈనెల 22వ తేదీ శుక్రవారం రోజున బహిరంగ వేలం పాటల్లో పాల్గొనవచ్చునన్నారు.టెండర్ దక్కించుకునేందుకు నిబంధనలకు లోబడి వరంగల్ స్టేషన్ రోడ్ లోని ఆకారపు గుడి ఆవరణలో జరుగు వేలం పాటలకు హాజరు కావాల్సిందిగా కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన అంబేద్కర్‌నగర్ బస్తీ కమిటీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఐదేళ్లుగా పంపిణీకి నోచుకోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు పంపిణీ చేయాలని బాలసముద్రంలోని సర్వేనెం.1066 గల అంబేద్కర్ నగర్, జితేందర్ సింగ్ నగర్ గుడిసెవాసులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు గత ఐదేళ్లుగా పంపిణీకి నోచుకోక నిరుపేదలు వాటిపై గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారని గత ప్రభుత్వాల వలె జాప్యం చేయకుండా త్వరితగతిన పంపిణీ చేయాలని కోరగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఒక వారం, పదిరోజుల్లో శుభవార్త ఉంటుంది అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో బస్తీ కమిటి అధ్యక్షులు ఎర్రచంద్రహాళ్ళి ఉపాదలక్షలు ఓరుగంటి స్వామి, కొయ్యడ కష్ణ, ఎర్ర, రూప, దరిగి రమేష్, బోచ్చు సరోజన, గద్దపాటి సాయికుమార్, ఓర్సు రాజు, దోవిల నర్సింగం, మాతుడి పెల్లి సుధాకర్, జిన్ను ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ పోటీలకు ఆర్బిట్ విద్యార్థులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ పరిధి ఎల్లాపూర్ శివారు ఆర్బిట్ ఈటెక్నో పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కర స్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడుతూ హనుమకొండలోని జేఎన్‌ఎస్ స్టేడియంలో సోమవారంజరిగిన 67వ జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ పోటీలలో పాఠశాలకు చెందిన పి.ఆదిత్య, కే.అఖిల్, కె.సాత్విక్ జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో పాఠశాల కరస్పాండెంట్ భగవాన్‌రెడ్డి, డైరెక్టర్ హరికరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టిసారించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికకావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ కోచ్ ప్రవీణ్, వ్యాయామ ఉపాధ్యాయుడు జె.రాకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు రావుల శ్రీకాంత్ అన్నారు. మండలంలోని నాగారంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో అయ్యప్పల కు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు, అయ్యప్ప స్వాములు పోరెడ్డి ప్రశాంత్ రెడ్డి, వాసు రాజసాంబయ్య, దినేశ్, వంశీ, రాజ, అనిల్‌కుమార్, స్వామి, దేవేందర్ రెడ్డి, కిషన్‌రెడ్డి, రోహిత్, నాగేశరా వు, రామకష్ణ, రమేష్, కిరణ్, సాయిబాబ, మెగిలి,సపత, సాంబయ్య, శివ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షునిగా బండారి సురేందర్

నవతెలంగాణ-హన్మకొండ

మంద కష్ణ మాదిగ నాయకత్వంలో గత 25 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న ఎస్సీల వర్గీకరణ పోరాటంలో ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తూ ఎన్నో నిర్బంధాలు ఆటుపోట్లు కేసుల పాలైన బండారి సురేందర్ మాదిగను మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు మంద కృష్ణమాదిగ తెలియజేశారు. మంగళవారం హరిత కాకతీయ హోటల్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సమీక్ష సమావేశంలో బండారి సురేందర్ మాదిగకు ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మంద కుమార్‌మాదిగ, వేల్పుల సూరన్న మున్నూరుకాపులు సురేందర్ కు నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడి గా నియమించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మా దిగ, సహకరించిన ఎంఎస్పి జాతీయ నాయకులు మంద కుమార్, వేల్పుల సూర న్నల, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్‌మాదిగ, జన్నుదినేష్, రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగల కు కృతజ్ఞతలు తెలిపారు. మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీల పక్షాన రాజ్యాధికారం సాధించేదాకా పోరాడుతానని సురేందర్ తెలిపారు.

పైడిపల్లి క్రిస్మస్ వేడుకల్లో అరూరి



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లి గ్రామంలోని గేస్తమనే ప్రార్ధన మందిరంలో వర్ధన్నపేట నియోజకర్గ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపించిన శాంతియుత మార్గంలో మనందరం ప్రయాణించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జన్ను శిబారాణి అనిల్, డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, సొసైటీ చైర్మన్ ఇట్యాల హరికష్ణ, మాజీ కార్పొరేటర్ వీర బిక్షపతి, నాయకులు కుమార్ యాదవ్, సతీష్, కరుణాకర్, రవిలు పాల్గొన్నారు.


లింగవివక్ష లేని సమాజ నిర్మాణమే లక్ష్యం



నవతెలంగాణ-హసన్‌పర్తి

లింగవివక్ష లేని సమాజ నిర్మాణమే లక్ష్యమని సీడీపీఓ పి.స్వరూపా రాణి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీలు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బేటీ బచావో.. బేటీ పడావో... కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆడ మగ తేడా లేకుండా అందరిని సమానంగా చూ డాలని, అందరిని సమానంగా పెంచాలని, చదివించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ సునిత, జిల్లా కోఆర్డినేటర్ కళ్యాణి, సూపర్‌వైజర్ వి.స్వరూప, బి.ప్రసూన, ఎస్.కల్పనలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నేదునూరి జ్యోతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును మంగళవారం హనుమ కొండ లోని ఎమ్మెల్యే నివాసం లో భారత జాతీయ మహిళా సమైక్య తెలంగాణ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి నేదునూరి రాజమౌళి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రజా సమస్యలపై, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన చిర్ర శేషాచలంగౌడ్ (47) గీతకార్మికుడు వృత్తిలో భాగంగా కల్లు గీసేందుకు చెట్టు ఎక్కుతుండగా ప్రమాదావశాత్తు కిందపడి తీవ్రగా యాలయ్యాయి. మంగళవారం స్థానికులు 108 అంబులెన్స్ వాహనంలో మెరుగైన చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాదిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే గీతకార్మిక ఎక్స్‌గ్రేషియా త్వరలో విడుదల చేయాలని ముచ్చర్ల గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు చిర్ర సోమయ్యగౌడ్ కోరారు.

డాక్టరేట్ పొందిన రవికి సన్మానం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మాణిక్యాపురం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు, ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ జాతీయ పురస్కార గ్రహీత చౌదరిపల్లి రవికుమార్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో 'ఒగ్గు కథ -నాటకీయ లక్షణాలు' అనే అంశం పై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ క్రమంలో మంగళవారం మండల బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు గట్టగల్ల శ్రీవారి ఆధ్వర్యంలో హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, మహేష్, కరుణాకర్, మనోహర్, ప్రవీణ్, విజయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంటును పునరుద్ధరించాలి : శరత్ కుమార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

జంట పట్టణమైన శివునిపల్లిలో పాత వాటర్ ప్లాంటును పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం స్థానిక సర్పంచ్ బూర్ల విష్ణుకు, గ్రామ యువజన నాయకులు, బీజేవైఎం జిల్లా నాయకులు కొలనుపాక శరత్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం శరత్ విలేకర్లలతో మాట్లాడుతూ వాటర్ ప్లాంటు ఏర్పాటుతో ప్రజలకు త్రాగు నీటి కష్టాలు తీరాయని, గత కొద్ది కాలంగా వాడకంలో లేకుండా పోయిందని, తద్వారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతే కాకుండా ప్లాంటు పై గతంలోని బకాయిలను వసూలు చేసి, జీపీ ఖాతాలో జమ చేసి, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-రఘునాథపల్లి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదామని స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం అనంతరం ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కడియం శ్రీహరిని పూలమాలతో ఘనంగా సన్మానించారు. శ్రీహరి మాట్లాడుతూ కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు ఎవరికి ఏ కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటానని ఎవరు ఆధైర్యపడవద్దని,నిత్యం అందుబాటులోఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తానన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కోసం ప్రణాళిక సిద్ధం చేసిందని, ప్రతీ ఒక్కరూ పార్టీ కోసం సైనికులుగా పని చేయాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో నా విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు గుడి వంశీధర్ రెడ్డి, బొల్లం అజయ్ మణికంత, రాష్ట్ర నాయకులు మారుజోడు రాంబాబు, నామాల బుచ్చయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-రఘునాథపల్లి

మండలంలోని కన్నయ్యపెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పగిడిపాల అశోక్, గబ్బెట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, నియోజకవర్గ ఇన్చార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పథకాలు అందజేయడంలో ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్,అరవిందురెడ్డి, కావటి భాస్కర్ యాదవ్, నీలం యువరాజు, సర్పంచ్ జట్టబోయిన రాజు, ఎంపీటీసీలు రచ్చ సోమానాథం, గూడెల్లి శిరీష సురేష్, గూడెల్లి మహేష్, పులి వెంకట్ నర్సు, తాళ్లపల్లి కరుణాకర్, రామాంజనేయులు, నజీర్, ఆక్బాషా, అజ్జు రాజు, యాదగిరి, రమేష్, కాజా, సమ్మయ్య అమరా బాబు, మునీర్, పగిడిపాల అశోక్, భాష కుమార్, మంతపురి అనిల్, కన్నా సోమయ్య, రామగోని రమేష్, రామగుని భాస్కర్, మంతపురి మైసయ్య, శేరి సోమిరెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పడమటి కేశ్వాపూర్ గ్రామం ఎంపీటీసీ చల్లా సక్కుబాయి గత 15 రోజులుగా గుండెనొప్పితో రమేష్ హాస్పిటల్‌లో ఒక స్టంట్ వేయించుకొని చికిత్స పొందుతునారు. వారిని రాష్ట్ర అధికార ప్రతినిధి మొగుళ్ళ రాజిరెడ్డి పరామర్శించారు.

ఆరు గ్యారంటీలలో మూడవది అమలు కాబోతుంది : కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-బచ్చన్నపేట

డిసెంబర్ 28నుంచి ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తారని, అందులోనే కొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని టీపీసీసీకిసాన్ కో-ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ తెలిపారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు స్వీకరణతోపాటు, ఇదివరకే ఉన్న రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, తప్పులు సరిచేయడం వంటి వాటికి కూడా అవకాశం ఇవ్వనుంది. గ్రామ సభల్లోనే కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేయడం, పింఛన్ల దరఖాస్తుకు అవకాశం ఇవ్వడం, హౌజింగ్ పైనా లబ్ధిదారుల నిర్ణయం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. రేషన్ కార్డుల కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారని ఇప్పటికీ సుమారు ఆరుసంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ జరగలేదని, ఇప్పటికే లక్షలుగా రేషన్‌కార్డు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- ఇద్దరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నవాబుపేట గ్రామ సమీపంలో రైస్ మిల్లు వద్ద జనగామ-సూర్యపేట జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవరుప్పులకు చెందిన కారుపోతుల సుధాకర్, కొడుకు వంశీ తమ ద్విచక్ర వాహనంపై జనగామ నుంచి దేవరుప్పులకు వెళుతున్న క్రమంలో నవాబుపేట వద్ద సింగరాజుపల్లి నుంచి జనగామకు మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఒగ్గు ఉదయ్ కిరణ్ వాహనాలు ఢీకొన్న ఘటనలో వంశీకి (26) తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. సుధాకర్, ఉదయ్ కిరణ్‌లకు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మృతుడి కుటుంబానికి సహాయం



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన మద్దికుంట్ల చంద్రయ్య ఇటీవలే మృతి చెందడంతో మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను, దివ్యంగ సంఘం మండలాధ్యక్షుడు స్వామి, దయన్న దివ్యాంగుల సంఘం నాయకులు పరామర్శించి, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దయన్న దివ్యాంగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, జిల్లా నాయకుడు దిండిగాల వెంకన్న, నియోజకవర్గ అధ్యక్షుడు షీల అంజయ్య, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజుల మధు, నర్ర సోమన్న, శివరాత్రి వెంకటేష్, శివరాత్రి స్వర్ణ, గాధరి శోభ, గండికోట రాజు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పని చేశాం... అద్భుత విజయం సాధించాం

- కార్యకర్తలంతా కేసీఆర్ వెంటే ఉన్నారు
- ప్రజల కోసం నికరంగా ఐదేళ్లు కొట్లాడెటోల్లు కావాలే
- ప్రగతి భవన్ ముందు కంచె వేసింది, తీసింది కాంగ్రెస్సే
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-నర్మెట్ట

జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలంగా ఉందని, బీఆర్ఎస్ గెలవాలి... కేసీఆర్ మళ్లీ సీఎం కావాలనే దృఢ సంకల్పంతో కార్యకర్తలంతా ఏలాంటి బేదాభిప్రాయాలు లేకుండా ఐక్యంగా పనిచేశారు కాబట్టే మనం అద్భుతమైన విజయం సాధించామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్మెట మండల కేంద్రంలోని వినాయక గార్డెన్‌లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సమావేశానికి పార్టీ మండలాధ్యక్షుడు చింతకింది సురేష్ అధ్యక్షత వహించగా, పల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డిని మొదటిసారి మండలానికి విచ్చేయగా, ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధి 17 గ్రామాల్లో 14 గ్రామాల్లో సంపూర్ణ మెజారిటీ ఇచ్చా రన్నారు. నర్మెట మండల ప్రజలంతా బీఆర్ఎస్ వెంట, కేసీఆర్‌తోనే ఉండాలనుకుని చాలా కృషి చేశారని, అందుకే మంచి మెజారిటీ వచ్చిందని, అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. ఈ నెల 9న ప్రమాణ స్వీకారం రోజునే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రమాణం చేశారని, కానీ, నేటికీ ఇవ్వలేదని ఆరోపించారు. మహాలక్ష్మి పథకంలో ఒక్క బస్ పథకం ఇచ్చి మిగితావి ఇవ్వకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇక సీఎం ఆఫీస్ ముందు ముళ్ల కంచె వేసింది కేసీఆర్ కాదని, ఆ రోజు వేసింది వాళ్ల ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి... ఈ రోజు తీసింది వారేనని గుర్తు చేశారు. పదేళ్ల కాలంలో విద్యుత్ విషయంలో ఏలాంటి ఇబ్బందులు లేవన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో తెచ్చిన అప్పుల గురించి చెబుతున్న సీఎం ఇచ్చిన ఆస్తుల గురించి మాత్రం చెప్పకపోవడం సరి కాదన్నారు. గతంలో19 లక్షల బోర్లు ఉంటే ఇప్పుడు 23 లక్షల బోర్లు ఏర్పాటు చేసుకున్నామన్నారు. సివిల్ కార్పొరేషన్‌కు సంబంధించి రూ.56 వేల కోట్లు అప్పులు చేసామని చెబుతున్నారే తప్ప, రూ. 45 వేల కోట్లు రావాలని చెప్పకుండా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వొద్దంటున్నారని, అయితే గతంలో సీతక్క, శ్రీధర్ బాబు ద్వారా ఇప్పించాము కదా..? అని గుర్తు చేశారు.ఐదేళ్లు నేను జీతం నేను తీసుకోనని, కార్యకర్తకు ఇస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రుల దగ్గరికి వెళ్లి మాట్లాడే శక్తి నాకు ఉందని, చట్టపరంగా ఎలా నిధులు తీసుకోవాలో అలానే తీసుకొస్తానన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నా దగ్గరికి రావొచ్చు... డైరెక్ట్‌గా వచ్చి సమస్య చెప్పుకోవచ్చన్నారు. వచ్చే ఆరు నెలల్లో ఎంపీ, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వస్తున్నాయని, మెజారిటీ సీట్లు మనం గెలిచే అవకాశం ఉందన్నారు. అయితే ఐదేళ్లు నికరంగా కొట్లాడే వాళ్లు మనకు కావాలన్నారు. కాంగ్రెస్ వాళ్లు గొడవలు చేసే ప్రయత్నం చేస్తారని, వారి దాడులను ఎదుర్కొనే నాయకులు, కార్యకర్తలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేజాద్ గోవర్ధన్ జెడ్పీటీసీ శ్రీనివాస్ జెడ్పీ కో-ఆప్షన్ నెంబర్ ఎండి గౌస్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శివరాజ్, స్థానిక సర్పంచ్ కమలాకర్ రెడ్డి, టిఆర్ఎస్ ఉమ్మడి మండల కన్వీనర్ పెద్దిరాజి రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నరసింగరావు, ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు నేరేటి సుధాకర్, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

- స్థానిక సంస్థల్లో కలిసి పని చేద్దాం విజయాన్ని అందిద్దాం
- స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-జనగామ

కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలని స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రఘునాథపల్లి, లింగాలగణపురం మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ నాయకులతో పాటు కార్యకర్తలు అంకిత భావంతో పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి బాటలు వేయాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ ఎన్నికలలో కార్యకర్తల కృషి ఫలితంతోనే నా విజయం సాధ్యమయిందని, అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రజలు ప్రభుత్వ మార్పు కోరుకోని తీర్పు నిచ్చారని, ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజల తీర్పు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు అధికారంలో ఉండాలని ఆశించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, అందుకు మాసంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. బహుళ నాయకత్వంలోనే బీఆర్ఎస్ కొంత బలహీన పడిందన్నారు.ప్రస్తుతం నియోజకవర్గంతో పాటు మండల, గ్రామ స్థాయిలో ఏక నాయకత్వం అవసరం అన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. అందరి సహకారంతో నియోజకవర్గాన్ని సంపూర్ణ అభివృద్ధి అంకిత భావంతో కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో లింగాలఘన్పూర్, రఘునాథపల్లి జెడ్పీటీసీలు గుడి వంశీధర్ రెడ్డి, బొల్లం మణికంత (అజయ్), ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు మారుజోడు రాంబాబు, చేబెల్లి సంపత్, నాయకులు వారాల రమేష్, పెండ్లి మల్లారెడ్డి, గొరిగే రవి, చెంచు రమేష్, మహమ్మద్ బాసూమియా, ఎదునూరి గట్టేషం తదితరులు పాల్గొన్నారు.



కొరివి క్రిష్ణ స్వామి స్ఫూర్తితో సాగుదాం

- ముదిరాజ్ సంఘం నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 56వ వర్ధంతిని సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన నాయకులు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో నియోజక వర్గ కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ చైర్మన్ నీల రాజు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ బూర్ల శంకర్ హాజరై మాట్లాడారు. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ వివక్ష లేని, సమసమాజ స్థాపన కోసం ఆయన పరితపించి, అణగారిన వర్గాలకు, ఆశాదీపంగా కొరివి కృష్ణస్వామి కృషి చేశారు. భావాలకు మరణంలేదని, తెలంగాణలో హైదరాబాద్ రూపకల్పన చేసి ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని, విశ్వవ్యాపితం, చేసిన మహోన్నత కీర్తి శిఖరం 33 సంవత్సరాలు హైదరాబాద్ ఏకగ్రీవ మేయర్‌గా చేసిన కుల సంఘాలను ఏర్పాటు చేసి విద్యాభ్యాసం చేసిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. క్రిష్ణస్వామి స్ఫూర్తితో ముదిరాజులంతా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల నాథ దేవస్థాన మాజీ చైర్మన్ కుంభం కుమారస్వామి, చిల్పూర్ మండలాధ్యక్షులు శాగ శ్రీనివాస్, శాగ నగేష్, మత్స్య శాఖా డైరెక్టర్ పుప్పాల రవి, యూత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు దారం నాగరాజ్, పిట్టల అజయ్, నీల శివలింగం, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడమేంటి..?



- ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గన్ను నర్సింహులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మహిళల్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడమేంటని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గన్ను నర్సింహులు అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల తన ఇంట్లో ఓ శుభకార్యానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ముఖ్య అతిథిగా ఆహ్వానించానని, అలాగే సహచర ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులను పిలిచినట్లు తెలిపారు.ఈక్రమంలో కొందరూ ప్రజాప్రతినిధులు నాయకులు ఎమ్మెల్యే కడియంతో ఫోటోలు దిగుతున్నారు. థానేదార్‌పల్లి ఎంపీటీసీ మాలోతు లలితశ్రీనును కూడా ఎమ్మెల్యేకు పరిచయం చేస్తున్న క్రమంలో వారు కాంగ్రెస్‌లో ఉన్నారు కదా..? వారి పార్టీ వారితో ఇబ్బంది పడతారేమో..? అని మాత్రమే కడియం అన్నారే తప్ప, మరో ఉద్దేశ్యంతో వారిని అనలేదని, అక్కడ మిగిలిన ప్రజా ప్రతినిధులు కూడా ఉన్నారని అన్నారు. సదరు ఎంపీటీసీని అవమానపర్చారని చెపుతున్న మాటలను ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ నాయకుడైన ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. మహిళల్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం సబబు కాదన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతో కాంగ్రెస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు కానీ, ఆ తర్వాత అందరం ఒక్కటేనని భావించే గొప్ప నాయకుడు కడియం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పురుమాని రజాక్, గుర్రం రాజు, మునిగెల రాజు, సీనియర్ నాయకులు బూర్ల శంకర్, నీల గట్టయ్య, తోట సత్యం, మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్, దుంపల పద్మారెడ్డి, బోసు ఐలయ్య, బైరి బాలరాజు, పాషా, డీబీఆర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడుగా గన్ను నర్సింహులు

బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్టేషన్‌ఘనపూర్ ఎంపీటీసీ-1 గన్ను నర్సింహులును మంగళవారం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. తనపై నమ్మకం ఉంచి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షునిగా నియమించిన ఎంపీటీసీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేఖ, ఎంపీటీసీలు పురుమాని రజాక్, గుర్రం రాజు, మునిగెల రాజు, బూర్ల లతాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడికి కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-పాలకుర్తి

సమస్యల పరిష్కారం పై పార్లమెంటుతో పాటు రాజ్యసభలో ఎంపీలను బీజేపీ ప్రభుత్వం అక్రమంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేడు ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలోని యూత్ కాంగ్రెస్ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్‌నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో సమస్యల పట్ల ఎంపీలు బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయడంతో సమాధానాలు చెప్పాల్సిందిపోయి సస్పెండ్ చేస్తున్నారని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటమికి ఈ దుశ్చర్య నిదర్శనమన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ ముట్టడికి తరలి వెళ్లామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, పెద్దవంగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బిసు హరిక్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

- యాదాద్రి రీజియన్ ప్రాంతీయ సమన్వయ అధికారిని రజిని



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలోని ప్రభుత్వ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 4వ తరగతి నందు ప్రవేశానికై ప్రకటన చేసినట్లు యాదాద్రి రీజియన్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రాంతీయ సమన్వయ అధికారిని ఎస్. రజిని తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్, టిటి డబ్ల్యూఆర్ఈఐఎస్, ఎంజెపిటిబిసి డబ్ల్యుఆర్ఈఐఎస్, టిఆర్ఐఎస్, గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం కొరకై ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 11న నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంపిక చేయబడిన పరీక్షా కేంద్రాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని డిసెంబర్ 18 నుండి జనవరి 6 వరకు ఆన్లైన్లో 100 రూపాయల రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 2023-24 విద్యాసంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే ఇందుకు అర్హులని. వివరాలకై సొసైటీకి చెందిన వెబ్సైట్ నందు లేదా సమీపంలో గల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని సూచించారు.

పట్టణ అధ్యక్షుడుగా నీల శ్రీధర్ నియామకం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్టేషన్‌ఘనపూర్ (చాగల్, శివునిపల్లి) పరిధి కలిపి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడుగా నీల శ్రీధర్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో భాద్యతలు అప్పగించినందుకు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ రెడ్డి, ఎంపీటీసీ సింగపురం దయాకర్, మండలాధ్యక్షులు శిరీష్ రెడ్డి, నాయకులు నాగరబోయిన శ్రీరాములు, మంద రమేష్, బొందయ్య, నర్సింహులు, డైరెక్టర్ చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు నిర్వహించాలి

- జిల్లా వైద్యాధికారి ప్రశాంత్

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు నిర్వహించే విధంగా వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు దృష్టి పెట్టాలని జిల్లా వైద్యాధికారి ప్రశాంత్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో పాలకుర్తి ఆసుపత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్ రాజుతో కలిసి ప్రశాంత్ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో డ్యూటీ డాక్టర్ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. డ్యూటీ డాక్టర్లు అందుబాటులో లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచడంతో పాటు ఆపరేషన్లు నిర్వహించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యులు కృషి చేయాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిహెచ్ డిప్యూటీ ప్రోగ్రాం అధికారి రవీందర్, వైద్యాధికారులు భాస్కర్, అశోక్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



భక్తి శ్రద్ధలతో ధనుర్మాస పూజలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

డివిజన్ కేంద్రంలో శ్రీతిరుమలనాథ స్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పూజలు భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రధాన అర్చకులు రామానుజ చార్యుల వేద పండితుల మంత్రోచ్చారణలతో జరుపుకున్నారు. భక్తులకు కొలిపాక సునీత, సతీష్ దంపతులు భక్తులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హేమలత నరేందర్, గోలి పద్మ శ్రీనివాస్, సంధ్య, స్వప్న సురేష్, వార్డు సభ్యులు వాణి, లక్ష్మి, రజిత, చంద్రకళ, రజనీ, ఉమ, రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలం వ్యవసాయ మార్కెట్లో ఎంసీపీఐయూ, ఏఐసీటీయూ ఆధ్వర్యంలో వేల్పుల వెంకన్న అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంసీపీఐయూ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. డిగ్రీ కళాశాల సాధన కొరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చ నాయక్, ఏఐసీటీయూ నాయకులు రమణ బోయిన సురేష్, రాసఉప్పలయ్య, బండారి నాగయ్య, నామాల వెంకన్న, లకావత్ రమేష్, దేగల మల్లయ్య, బానోతు శ్రీను, జీనుగుల పుల్లయ్య, భాషబోయిన మల్లయ్య, లాకావత్ శ్రీను, బానోతు ఇసు, బాలు, ధరావత్ శ్రీను పాల్గొన్నారు.





పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి

నవతెలంగాణ-తొర్రూరు

పశుమిత్రలకు కనీస వేతనాలు అందించాలని పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు నజియా బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగరి మంగలు అన్నారు. పశుమిత్రల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పశుమిత్రల సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.గత ప్రభుత్వం మహిళా, పొదుపు సంఘాల్లో చురుకైన మహిళలను గుర్తించి శిక్షణ అందించి పశుమిత్రలుగా నియమించారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులు, గొర్రెలు,గేదెలు, మూగ జీవాలకు అనేక రకాల వైద్య సేవలు అందించేందుకు పశు మిత్రలను వినియోగించుకుందని తెలిపారు. 8 ఏళ్లుగా వేతనం లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మా కష్టాన్ని గుర్తించి కనీస వేతనం నిర్ణయించాలని, అప్పటివరకు ఆశావర్కర్స్ మాదిరిగా పారితోషకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త రజిని, ప్రతినిధులు శ్రావణి, సరళ, మంజుల, స్వప్న, అనిత, స్వప్న, రాజేశ్వరి, సంధ్య, అనిత, సంధ్యారాణి, రజితలు తదితరులు పాల్గొన్నారు.



సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉంది

- మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోటలో సీపీఎం కార్యాలయానికి వస్తే సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని ఆత్మీయులను కలిసినట్లుగా ఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు మంగళవారం మహబూబాబాద్ సీపీఎం కార్యాలయంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడారు. మానుకోట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎర్ర జెండా పోరాటాల వల్లే ప్రజలకు మేలు జరుగుతుందని, సీపీఎం శ్రేణుల సహకారం తన విజయానికి ఎంతో తోడ్పడిందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం ప్రజలకు అంకితమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో ఎర్ర జెండా తనకు అండగా నిలవాలని కోరారు. మానుకోటలో పేదలకు ఇండ్ల స్థలాల ద్వారా ఆశ్రయం కల్పించిన పార్టీ చాలా గొప్పదని, రాబోయే కాలంలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి, వారికి గృహలక్ష్మి పథకం కింద రుణాలు కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు న్యాయంగా పేదలకు అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే మురళినాయక్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్‌ను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య ఆకుల రాజు, అలవాల వీరయ్య, మారుతినేని పాపారావు, సమ్మెట రాజమౌళి, డి.రామూర్తి, కుర్ర మహేష్, మోడెమ్ వెంకటేశ్వర్లు, తిలక్‌బాబు, సైదులు రావుల రాజు, హేమ నాయక్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, చిపిరి యకయ్య, చాగంటి భాగ్యమ్మ, గడిపెల్లి ప్రమీల, బానోతు వెంకన్న, ఎస్‌కే తాజ్జు, బేగం, వంకుడొతు రమాదేవి, యమగని వెంకన్న, ఎర్ర శ్రీనివాస్, కుమ్మరికుంట్ల నాగన్న, శాఖ కార్యదర్శులు, భూ పోరాట టీమ్ లీడర్స్ పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి

నవతెలంగాణ-తొర్రూరు

క్రీడలపై విద్యార్థినీ, విద్యార్థులు ఆసక్తి పెంపొందించుకోవాలని పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఓ. జ్యోతి అన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో అండర్-14, 17, 19 విభాగాల రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉమ్మడి పది జిల్లాల నుంచి 600 క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఎస్జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి, రాష్ట్ర పరిశీలకులు అంతటి శంకరయ్య, జిల్లా క్రీడా కన్వీనర్ చెడుపల్లి ఐలయ్యలు తొలి రోజు బాక్సింగ్ పోటీలను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రింగ్‌లోకి దిగిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ ధైర్యం ఉన్నవారే బాక్సింగ్‌లో రాణిస్తారని, ఈ ఆటకు నిరంతర సాధన అవసరమని తెలిపారు. విద్యతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయని తెలిపారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా ధ్రువీకరణ పత్రాలు అందిస్తామన్నారు. క్రీడా ధ్రువపత్రాలు ఎంతో విలువైనవని, ఉన్నత విద్య నభ్యసించేందుకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల నిమిత్తం ప్రభుత్వం 2 శాతం క్రీడా కోటా వర్తింప చేస్తుందని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక పరిశీలకులు పార్థసారథి, పీఈటీలు సునీల్, విజయ్ చందర్, సత్యనారాయణ, ఎస్‌జీఎఫ్ఐ ప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

ఆహారంతోనే ఆరోగ్యం : ప్రేమ్‌కుమార్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారానే ఆహారంతో ఆరోగ్యం పెంపొందించుకోవచ్చునని, రైతు లేనిదే మెతుకు లేదు... మెతుకు లేనిది బతుకు లేదు... సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతు ఆయుష్ పెరుగుతుందని రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము ప్రేమ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని వలిగొండలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ప్రేమ్ సాగర్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను రైతు వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయానికి కూలీల కొరత తీవ్రంగా ఉందని దీంతో వివిధ రకాల పంటలను పండించడానికి వెనుకడుతూ సులభంగా పండించే వరి వైపు మొగ్గ చూపుతున్నారన్నారు. ఉపాధి హామీ పనులను రైతులకు అనుసంధానం చేస్తే గతంలో మాదిరిగా అన్ని రకాల పంటలను పండించి రైతు సమగ్రాభివృద్ధి పొందుతారన్నారు. ఆర్గానిక్ సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి మనిషి యొక్క ఆయుష్షుని పెంచుకోవాలని ఆయన సూచించారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతి ద్వారా నాటి కాలంలో పండించిన రైతుల పంటలు రాగులు, కొర్రలు, జొన్నలు, సజ్జలు, చిరు ధాన్యాలు తదితర పంటలు వేసుకుని జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం రైతు ఉత్పత్తిదారుల సంస్థ డైరెక్టర్ సంకు శ్రీపాల్‌రెడ్డి , వేముల వెంకటేశ్వర రెడ్డి, గండి శ్రీనివాస్, ఆకుల సుధాకర్, తోట నాగన్న, బండి శ్రీనివాస్, చాగంటి శ్రీనివాస్, బండి వెంకన్న, సంస్థ సీఈఓ సంతోష్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు : రామచంద్రయ్య శర్మ

నవతెలంగాణ-పెద్దవంగర



సమాజంలో ఉత్తమ సేవలు అందించినప్పుడే ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్ అన్నారు. గతంలో పాఠశాల హెచ్‌ఎంగా విధులు నిర్వహించి, ఇటీవల గెజిటెడ్ హెచ్‌ఎంగా పదోన్నతి పొంది, బదిలీ అయిన అర్రోజు విజయ్ కుమార్‌ను మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం కష్టపడి పని చేసే ఉపాధ్యాయులకు సమాజంలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. విజయ్ కుమార్ పాఠశాలకు చిత్తశుద్ధితో సేవలందించారని తెలిపారు. మండలానికి దూరవిద్యా కేంద్రాన్ని తీసుకురావడానికి ప్రత్యేక చొరవ చూపారని చెప్పారు. ఆయన సేవలను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, టకీ పాషా, అంజయ్య, షౌకత్ అలీ, యాకయ్య, విజయ్ కుమార్, వెంకన్న, శ్రీనివాస్, సువర్ణ, హైమ, కరుణ, సీఆర్పీ లు రమాదేవి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

బైకు అదుపు తప్పిపడడంతో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-చిన్నగూడూరు



బైకు అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన మాలోత్ బిక్షపతి మహబూబాబాద్ నుండి ఉగ్గంపల్లికి వస్తుండగా మండల కేంద్రంలో బైక్ అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో బంధువులు మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్‌కి తరలించారు.

గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

- ప్రిన్సిపాల్ బి.భాగ్యం

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలల్లో 2024 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి ప్రవేశాలకు మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ బి. భాగ్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. విద్యార్థులు జనవరి 6లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలి. ఫిబ్రవరి 11న రాతపరీక్ష నిర్వహించి మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ భాగ్యం సూచించారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. సంఘం యూనిట్ అధ్యక్షుడు ఇట్టే సోమారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం విరమణ అనంతరం ప్రతీ ఒక్కరు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు ప్రశాంత జీవితం గడపాలని, భావితరాలకు రిటైర్డ్ ఉద్యోగులు దిశ నిర్దేశం చేయాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోరిక మేరకు తొర్రూరులో విశ్రాంత ఉద్యోగులకు భవనం, ఎటీవో కార్యాలయం, వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డిలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మైస మారయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమయ్య, ఉపాధ్యక్షుడు ప్రసాద్ రావు,రాష్ట్ర కౌన్సిలర్ విశ్వనాథ్ చారి, మండలాధ్యక్షుడు కోటయ్య, కార్యదర్శి ఎండి యాకుబ్ అలీ, కృపాకర్ రాజు, కమలాకర్ స్వామి, జనార్ధన్ రాజు, కృష్ణారెడ్డి, సోమయ్య, ఎస్బిఐ మేనేజర్ నాగభూషణ చారి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కుబడిగా సామాజిక తనిఖీ గ్రామసభలు..!

- సమాచార లోపంతో హాజరు కానీ ఉపాధి కూలీలు

నవతెలంగాణ-మరిపెడ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా మండలంలో నిర్వహిస్తున్న గ్రామసభలు మొక్కుబడిగా సాగుతున్నాయి. సమాచార లోపంతో ఏ గ్రామంలో కూడా ఉపాధి కూలీలు పెద్దగా హాజరు కాలేదు. బుధవారం మండలంలోని గాలివారిగూడెం, బాల్నిధర్మారం, గుర్రప్పతండ, ఊల్లేపల్లి, రాంపురం, చింతలగడ్డ తండా, వెంకంపాడు, వాల్యా తండాతోపాటు తదితర గ్రామాలలో సోషల్ ఆడిట్ గ్రామసభలు నిర్వహించారు. ఈ సభలకు గ్రామ సర్పంచులు అధ్యక్షత వహించగా మూడు సంవత్సరాల పాటు నిర్వహించిన ఉపాధి పనుల ప్రగతి నివేదికలను ఆయా గ్రామాల డిఆర్పీలు ప్రవేశపెట్టారు. గాలివారిగూడెం గ్రామసభ ప్రారంభం గాక ముందే రెండు వర్గాల మధ్య పంచాయతీ పెరిగి రసభసగా మారింది. వచ్చిన ఆడిట్ అధికారులకు అర్థంకాక ఉక్కిరిబిక్కిరికి లోనయ్యారు. చివరికి పోలీసుల రంగ ప్రవేశంతో సభ సజావుగా కొనసాగింది. బాల్నిధర్మారం గ్రామంలో ఉపాధి కూలీలు సభకు పెద్దగా హాజరు కాలేదు. సమాచారం ఇచ్చిన ఎందుకు హాజరు కాలేదని తనిఖీ అధికారులు స్థానిక ఉపాధి సిబ్బందిని ప్రశ్నించారు. గుర్రప్పతండ గ్రామసభలో సర్పంచ్ హాజరు కాకపోవడం పై ఉపాధి కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉపాధి తనిఖీల రికార్డులపై గ్రామసభ ఉంటుందని ముందస్తు సమాచారం ఎవరికీ ఇవ్వలేదని ఆ గ్రామానికి చెందిన యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారుల చేతతప్పులు చేయించి తప్పించుకుంటున్నారని కొందరు ఉపాధి కూలీలు అధికారుల ముందు ఆవేదన వెళ్లగక్కారు. మూడు సంవత్సరాల క్రితం చేసిన పనులను ఎప్పటికప్పుడు టెక్నికల్ అసిస్టెంట్లు రికార్డు చేయాల్సి ఉండగా ఎక్కడకూడా ఫోటో ఆధారాలతో సరైన రికార్డులు లేవని డిఆర్పీలు ఆయా సభలో వెల్లడించారు. అంతేగాక నాటిన మొక్కలను సంరక్షించడంలో గ్రామ పంచాయతీలు వైఫల్యం చెందినట్లు తనిఖీ ద్వారా తెలిసిందన్నారు. కొన్ని దిక్కుల చేసిన పనికి డబ్బులు రావడం లేదని మండల స్థాయి అధికారులకు డిఆర్డిఏ ఆఫీసుకు ఫిర్యాదు చేసిన పెద్దగా ఎవరు పట్టించుకున్న పరిస్థితి లేదని ఆ గ్రామాలకు చెందిన ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సరీలో పని చేసిన లేబర్‌కు డబ్బులు రాలేదని వెంకంపాడు, చింతలగడ్డ తండా, వాల్యా తండ, తదితర గ్రామాల వారు ఆడిట్ అధికారుల ముందు మొరపెట్టుకున్నారు. క్రీడామైదానాల పేరుతో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలలో ఒక్కనాడు ఆట స్థలంలో ఆడింది లేదని పనికిరాని వాటికి నిధులు వృథా చేసినట్లు ఆయా గ్రామాల యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనాప్పటికీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపనుల నిర్వహణ ఆశించినంత స్థాయిలో జరగటం లేదని ఆడిటర్లు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనుల ద్వారా అనేక రకాలుగా ఉపాధి పొందవచ్చుని దీనిని ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని డిఆర్పీలు గ్రామసభలలో వివరించారు. ఈ గ్రామ సభలకు సర్పంచులు ఎడెల్లి రామయ్య, దార ఆనంద్, సిహెచ్.ప్రభాకర్ యాదవ్, ఆర్.లావణ్య రెడ్డి, గుగులోత్ పాక, తప్పెట్ల ఉప్పలమ్మ పంచాయతీ కార్యదర్శులు సరిత, రవి, రవికుమార్, అనురాధ, సుధాకర్, మౌనిక, డిఆర్పీలు నరసింహ, అనిల్, చందు, ఏకలక్ష్మి, సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది. ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



నేడు మండల ప్రజా వేదిక : ఎంపీడీవో కే.ధనసింగ్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 13వ విడత మరిపెడ మండల ప్రజా వేదిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గురువారం నాడు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కే.దన్సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి గుగులోత్ అరుణ రాంబాబు అధ్యక్షతన సభ జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్, డిఆర్డిఏ పిడి, ఏపీడి, జిల్లా,మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని, ఉపాధి కూలీలు ప్రజా వేదికలో పాలుపంచుకొని ఉపాధి హామీ పనుల సమస్యలు పరిష్కారం చేసుకోవాలన్నారు.

ఆటో కార్మికులకు ఉపాధి చూపాలి

- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి

నవతెలంగాణ- మరిపెడ



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ఇవ్వడం వల్ల రవాణా రంగంలో సుమారు 80 లక్షల మంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, వారందరినీ ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచితబస్సు ప్రయాణం పేరుతో మహాలక్ష్మి పథకం ప్రారంభించడం వల్ల రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 80 లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని డిమాండ్ చేశారు. వేల రూపాయలు ఫైనాన్స్‌లు తీసుకొచ్చి వివిధ రకాల వాహనాలు తీసుకొచ్చిన కార్మికులు వాటిని నడపలేక ఆటోకు ఈఎంఐ ఫైనాన్స్ కట్టలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల కార్మికుల రోడ్డు పాలవుతున్నారని, ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. అందులో భాగంగా 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12 వేల రూపాయలు మేనిఫెస్టోలో పెట్టారని అలా కాకుండా ప్రతినెల ఆటో డ్రైవర్ రుణ భృతి కింద 15 వేల రూపాయలుఇవ్వాలన్నారు. ఆర్టీసీ సంస్థలో నాణ్యత పొందిన ఆటో డ్రైవర్ల అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న డ్రైవర్లకు సగం ధరకే ఇవ్వాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ యూనియన్లతో చర్చలు జరిపి సమస్యకు ముగింపు పలకాలని రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన పాలకులు

- రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-బయ్యారం



75 స్వతంత్ర భారత పాలనలో ప్రజల సమస్యలు మరింత పెరిగిపోయాయని, ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించటంలో పాలక వర్గాలు విఫలమయ్యాయని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పార్టీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీక్రిష్ణ అధ్యక్షతన జరిగిన బయ్యారం, గార్ల మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో నిరుద్యోగం, దారిద్ర్యం పెరిగి పోతుందని, ప్రపంచ ఆకలిసూచిలో మన స్థానం అట్టడుగున ఉందని, అభివృద్ధిలో దూసుకుపోతున్నామని చెప్పే మాటలు బూటకమని ఆయన దుయ్యబట్టారు. ప్రజల అసంతృప్తిని సొమ్ము చేసుకొని ఓట్ల ద్వారా గెలుస్తున్న ప్రత్యామ్నాయ పార్టీల పాలన గత పాలకుల దారిలోనే కొనసాగుతుండటం వల్లనే దేశం ఈ దుస్థితిలో వుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ నియంతృత్వ పాలనపై వ్యతిరేకతతోనే కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించారన్నారు. నెగిటివ్ ఓటుతో గెలిచిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ఉందన్నారు. పౌరహక్కులను రక్షించుకోవాల్సింది ప్రజలేనని ఆయన అన్నారు. సామాజిక, ప్రజాఉద్యమాలు మాత్రమే నియంతృత్వ విధానాలను నిలువరించగలుగుతాయన్నారు. జెండాలు వేరైనా అన్ని పార్టీల పరిపాలనలో ధనికులు మరింత ధనికులుగాను, పేదలు మరింత పేదలు గాను మారుతున్నారన్నారు. భూస్వామ్య, పెట్టుబడిదారీ అనుకూల రాజ్యాంగ యంత్రాన్ని ధ్వంసం చేసినప్పుడే ప్రజల బ్రతుకులు మారతాయన్నారు. ప్రజలను చైతన్య వంతం చేసి బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించటమే విప్లవ కమ్యూనిస్టు కార్యకర్తల ప్రధాన లక్ష్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, ఊకె పద్మలు, నాయకులు మాధంశెట్టి నాగేశ్వరరావు, తుడుం వీరభద్రం, బానోత్ నర్సింహ, అరెం కోటమ్మ, పూనెం లింగన్న, సూరబాక రాంబాబు, తొగరు కొమరయ్య, పాయం సమ్మయ్య, మేకపోతుల నాగేశ్వరరావు, గౌని భద్రయ్య, కుసిని బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రత్యేక ఓటర్ జాబితా రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అఖిలపక్ష పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతకు ఓటు హక్కు కల్పించనున్న నేపథ్యంలో సెకండరీ సమ్మర్ రివిజన్ ప్రత్యేక ఓటర్ల నమోదు జాబితా రూపకల్పనకు చేపడుతున్న ప్రణాళిక పై కలెక్టర్ అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 20 నుండి ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు, 2024 జనవరి 6వ తేదీ నుండి 22 తేదీ వరకు అభ్యంతరాలు అందజేయవచ్చునన్నారు. జనవరి 6న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించనున్నమని 2024 ఫిబ్రవరి 8న తుది ఓటర్ల నమోదు జాబితాను ప్రకటిస్తామన్నారు. బీఎల్ఓలకు, సూపర్వైజర్లకు ఓటర్ల జాబితా నమోదుపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మృతులఓటర్ల వివరాలు రిజిస్టర్లో నమోదు చేస్తామని వాటి తొలగింపుపై స్థానికంగా విచారణ చేపడతామని పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు. అదేవిధంగా డబుల్ ఓటర్ల తొలగింపుకు చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగుల ఓటర్ల మార్కింగ్ పెరగాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీరామగిరి పరిధిలోని బంజరతండాతోపాటు పలు తండాలో సుమారు నాలుగు నుండి ఐదు కిలోమీటర్ల దూరం ఉన్నాయని, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు పార్టీ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తేగా నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ శాతం పై పట్టణ ప్రాంతాలలో 60 శాతం నమోదు కాకపోవటం తమ దృష్టికి వచ్చిందని గ్రామీణ ప్రాంతంలో ఓటింగ్ శాతం 90 శాతానికి చేరుకున్నదన్నారు. పట్టణ ప్రాంతం ఓటర్లను చైతన్యవంతులు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు సురేష్ నాయుడు, వెంకన్న, కన్నా, రాము, శివరాజు, విజయసారథి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-గార్ల

ఉద్యోగం రాదేమోనని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుని మరణించిన నిరుద్యోగి భూక్య వినయ్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే కోరం కనకయ్య భరోసా ఇచ్చారు. ఉద్యోగం రాదేమోనని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుని ఇటీవల మరణించిన వినయ్ కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. ప్రభుత్వం ఎల్లా వేళాల అండగా ఉంటుందని మనోధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. వినయ్ చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే హరిప్రియా పరామర్శ

మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా మండలంలోని ఎర్రమట్టి తండాలో వినయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంఅందించారు.మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వినయ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల నాయకులు పానుగంటి రాధాకృష్ణ, సర్పంచ్ భూక్య రాంబాయి, ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ సింగ్, భూక్య హరిలాల్ ఉన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

వినయ్ కుటుంబానికి యాభై లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ ,ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న, నియోజకవర్గ ఇంచార్జ్ బాదావత్ ప్రతాప్, నాయకులు విజయకాంత్, శ్రీనివాసరావు, ఉపేందర్, కాంతారావు, సత్యనారాయణ, వినోద్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సోదరుడు కిషన్ నాయక్ మృతి

నవతెలంగాణ-మహబూబాబాద్



మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సోదరుడు కిషన్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం కిషన్ నాయక్ మృతదేహాన్ని కొరవి మండలం పెద్ద తండా గ్రామంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, ఎంపీ మాలోత్ కవిత, పరకాల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డితో పాటు పలువురు రాజకీయ నాయకుడు ప్రజాప్రతినిధులు సందర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నాయకులకు గాయాలు

నవతెలంగాణ-బయ్యారం



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కాంగ్రెస్ నాయకులకు తీవ్ర గాయాలయ్యాయి. మండల పరిధిలోని కొత్తపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు వడ్లముడి సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోగినేని సీతా రామయ్యల వాహనం ఇల్లందు మండలం వేములవాడ గ్రామం వద్ద పశువులను ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.

నవతెలంగాణ 5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | డిసెంబర్ 20, 2023 | www.navatelangana.com

నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

- జిల్లా సంక్షేమ అధికారిని ఇపి ప్రేమలత

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా మహిళా, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ అధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటల నుండి ములుగులోని గిరిజన భవన్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి ఇపి ప్రేమలత ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ ప్రారంభిస్తారని విద్యార్థులు , స్వచ్ఛంద సంస్థలు, సమస్త దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

లక్నవరం చెరువు రబీ తైబందీ ఖరారు

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని లక్నవరం చెరువు రబీ తైబందీగా కోట రాంపూర్ కాలువ దిగువన 1900 ఎకరాలుగా నీటిపారుదలశాఖ డి ఈఈ శ్రీనివాస్ ఖరారు చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రబీ తైబందీ సమావేశం తాహసిల్దార్ అల్లం రాజకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం చెరువులో నీటి నిలువ సామర్థ్యాన్ని బట్టి మేడారం జాతర నీటి విడుదల దష్ట్యా ప్రధాన కాలువలలో ఒకటైన కోట రాంపూర్ కాలువ ఆయకట్టు 1900 ఎకరాలను నిర్ణయించినట్టు తెలిపారు. ఈ యాసంగి సాగును రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఏఈఈ లు క్రాంతి కుమార్, ఉపేందర్ రెడ్డి, అర్షద్, రైతులు పాల్గొన్నారు.

కమలాపురం చేరిన స్వాముల మృతదేహాలు

- మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

నవతెలంగాణ-మంగపేట

శబరిమలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో తమిళనాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మత్యువాత పడ్డ ముగ్గురు స్వాముల మృత దేహాలు మంగళవారం సాయంత్రం వారి స్వగ్రామమైన కమలాపురం చేరుకున్నాయి. మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు తలారి సుబ్బయ్య నాయుడు, నర్ర సాంబయ్య, వెంకట్రాజు , కూనూరు అజయ్, జరుపుల రాము అనే ఐదుగురు స్వాములు తమ 41 రోజుల అయ్యప్ప దీక్ష ముగియడంతో ఈ నెల 14వ తేదీన మాల విరమణకు శబరిమలకు కారులో వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ నెల 17న తమిళనాడులో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో కారులో ఉన్న సుబ్బయ్య నాయుడు, నర్ర సాంబయ్య, వెంకట్రాజు అనే ముగ్గురు స్వాములు అక్కడికక్కడే మరణించిన విషయం విదితమే. కాగా ఆదివారం మరణించిన ఆ స్వాముల మృత దేహాలను మంత్రి సీతక్క, ప్రభుత్వ పెద్దల సహకారంతో మంగళవారం సాయంత్రానికి వారి స్వస్థలమైన మండలంలోని కమలాపురం చేర్చారు. విగత జీవులుగా వచ్చిన వారి మృతదేహాలను చూసిన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో సౌమ్యులుగా పేరు పొందిన ముగ్గురు వ్యక్తులు ఒకేసారి మరణించడం గ్రామస్తులను కంటతడి పెట్టించాయి.







రాష్ట్రస్థాయి క్రీడలకు జూకల్ విద్యార్థిని

నవతెలంగాణ-చిట్యాల



భూపాలపల్లి జిల్లాస్థాయి సీడబ్ల్యూఎస్ఎన్ ఆటల పోటీలలో పాల్గొని రన్నింగ్ ,షాట్ పుట్, జావిలిన్ త్రో మూడు ఈవెంట్స్‌లలో మూడు ప్రథమ స్థానాలు పొంది రాష్ట్రస్థాయికి మండలంలోని జూకల్ గ్రామ విద్యార్థిని ఆసంపల్లి వైష్ణవినీ ఎంపికైంది. గ్రామ సర్పంచ్ పుట్టపాక మహేందర్ ఎంపీటీసీ జంబుల తిరుపతి, ఎస్ఎంసీ చైర్మన్ గుండెకారి రమేష్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు జగదీశ్వర్, ఉపాధ్యాయులు కలిసి సదరు విద్యార్థిని ఘనంగా సన్మానించారు. సంకల్ప బలం ఉంటే దేన్నైనా సాధించ వచ్చు అని వైష్ణవిని ఉద్దేశిస్తూ సర్పంచ్ మహేందర్ కొనియాడారు. ఈనెల 27న రాష్ట్రస్థాయిలో జరిగే ఆటల పోటీలలో గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటవస్తులు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.25వేల విలువైన సెటిల్, త్రో బాల్, క్రికెట్, చెస్, వాలీ బాల్, ఫుట్ బాల్, బ్యాట్మింటన్ తదితర ఆట వస్తువులను ఆర్తిఏ గ్రేటర్ అట్లాంటా తెలంగాణ అసోసియేషన్ డైరెక్టర్ ప్రభాకర్ అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్కా భాస్కర్‌రావు తెలిపారు. ఇందుకు పాఠశాల తరుపున అసోసియేషన్ అధ్యక్షుడు వెన్నెల జనార్దన్, చైర్మన్ పర్స శ్రీనివాస్, డైరెక్టర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కానిస్టేబుల్ సతీష్ ఎంపిక

నవతెలంగాణ-గణపురం



ఈనెల 23,24,25 తేదీలలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని బాలానగర్ హెచ్ఐఎల్ క్రీడామైదానంలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి 69వ సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు నుండి గణపురం మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కంచెర్ల సతీష్ ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సతీష్ కు బ్యాడ్మిం టన్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రవీందర్, జనరల్ సెక్రెటరీ వీరన్న, సెలక్షన్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి ఎంపికకు సహకరించిన ఉమ్మడి వరంగల్ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులకు కానిస్టేబుల్ సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

వారసత్వ ఉద్యోగాలు పోగొట్టిన చరిత్ర జాతీయ సంఘాలది : టీబీజీకేఎస్

నవతెలంగాణ -కోల్ బెల్ట్



తండ్రి, కొడుకుల వారసత్వ ఉద్యోగాలు పోగొట్టిన ఘన చరిత్ర జాతీయ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, ఎన్టీయూసీదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబీజికేఎస్) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య అన్నారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 గనిలో ఫిట్ సెక్రటరీ సాంబయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌కు ఆయన హాజరై ప్రసంగించారు. జాతీయ సంఘాలు పోగొట్టిన అనేక హక్కులను టీబీజీకేఎస్ తిరిగి తీసుకురావడమే కాకుండా, అతి ముఖ్యమైన తండ్రీ కొడుకుల వారసత్వ ఉద్యోగాలను బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తిరిగి సాధించామని చెప్పారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో 60కి పైగా హక్కులను సాధించిన కార్మిక సంఘం టీబీజీకేఎస్ మాత్రమేనని, కార్మికుల ఓట్లు అడిగే నైతిక హక్కు టీబీజీకేఎస్‌కు మాత్రమే ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు జక్కిరెడ్డి, సమ్మిరెడ్డి, అధికార ప్రతినిధి దేవరకొండ మధు, నరేష్ నేత, శశి గౌడ్, సురేష్, భోగం నరేందర్ ,చక్రపాణి ,సురేష్, కుమారస్వామి ,కిరణ్ ,సంపత్, గౌడ్ వెంకట్ రాజం, మాకోటి ఓదెలు, బోయ కుమార్, సర్వోత్తమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి

- సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారయ్య యాదవ్
- సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా అశోక్

నవతెలంగాణ - ములుగు



క్రీడలు విద్యార్థుల్లో మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడటంతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొంది స్తాయని సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్నెబోయిన సారయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ములుగులో ఇంచార్జి డీవైఎస్ వో వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నానం రాజయ్యతో కలిసి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సారయ్య యాదవ్ మాట్లా డుతూ.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, శరీరానికి వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులకు ఉద్యోగ రంగాల్లో ఎన్నో అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. సైక్లింగ్ అనేది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. ఈ సంద్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా పోరిక అశోక్ బాబును ఎన్నుకున్నారు. పోషకులుగా దొంతిరెడ్డి బలరాం రెడ్డి, గండ్రకోట కుమార్, గౌరవ అధ్యక్షునిగా బాదం ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా సంగ రంజిత్, సుంకరి సహదేవ్, రావులపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా పోరిక ఆస్పిలాల్, ప్రచార కార్యదర్శిగా జి.విష్ణు, సంయుక్త కార్యదర్శులుగా యేట్టి భూషణం, జక్కుల రేవంత్ యాదవ్, చిలపాక ఆనంద్, కోశాధికారిగా పోరిక మోహన్ లాల్, సలహాదారుగా సంగ చేరాలు, బల్గూరి వేణు, కార్యవర్గ సభ్యులు గా సంపంగి సాంబ రాజు, రెబెల్లి రమేష్, ఉప్పు నరేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు గుండబోయిన మల్లయ్య మాధవి, తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. మంగళవారం రానున్న రోజులలో లోక్ సభ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన పలు రాజకీయ పార్టీల నాయకులు, తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బందితో పోలింగ్ స్టేషన్ల సవరణ మార్పులపై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఓటర్లకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఓటర్లు ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు అను సంధానంగా నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ నియమాల ప్రకారం1500 మంది ఓటర్ల కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు ఓటర్ల ఇండ్లకు 2కిలోమీటర్ల లోపు ఉండేలా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్, ఆర్డీవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దు

దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దని ఈనెల 28 లోపు రెండు పడుక గధుల కేటాయింపు కై రీ ఎంక్వైరీ పై నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.మంగళవారం రెండు పడుక గధుల ఇండ్ల కేటాయింపుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. భూపాలపల్లి పట్టణంలో రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో అనర్హులు ఎవరైనా ఉంటే వెంటనే గుర్తించేందుకు రీ ఎంక్వైరీ చేయుటకు 8 బృందాలుగా జిల్లా అధికారుల నియామకం చేశామని అన్నారు. ఇండ్ల కేటాయింపు కోసం ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. అర్హులైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి ఇండ్లు అందజేస్తామని తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో భాస్కర గడ్డ వద్ద నిర్మించిన 416 రెండు పడుక గదుల ఇండ్ల కేటాయింపు పై అభ్యంతరాలు ఉంటే రాత పూర్వకంగా అందించాలని తెలిపారు. అధికారుల బృందం లబ్ది దారుల వివరాలను మరోసారి పరిశీలించి డిసెంబర్ 28 లోపు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇండ్ల దరఖాస్తు సమయంలో ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, తప్పుడు సమాచారం అందిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, సంభందిత అధికారులు, పంచాయితీ సెక్రటరీ లు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలి : ఈడీఎం

నవతెలంగాణ - ములుగు



ప్రజల నుంచి వచ్చే అర్జీలను మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఎప్పటిక ప్పుడు పారదర్శకంగా త్వరితగతిన చేసి ప్రజలకు సహకరించాలని ఆదేశిం చారు. ములుగు మండలంలోని మీ సేవా కేంద్రాలను ములుగు జిల్లా ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సామాజి దేవేందర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీ సేవలో పలు రికార్డులను పరిశీలించారు. మీ సేవ కేంద్రాల వద్ద ప్రజలను సమస్యలపై ఆరా తీశారు. కాగా మండలంలో ఆధార్ నమోదు కేంద్రం లేక ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు చలిలో ఉదయాన్నే లేచి పక్క మం డలాలకు పరిగెడుతున్నా ఆధార్ సేవలు అందడం లేదని వాపోయారు. ఆధార్ లేక నానా అవస్థలు పడుతున్నామని పలువురు ఈడీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఈడీఎం మండలంలో త్వరలోనే ఆధార్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట టీఎస్ టీఎస్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పొలజు విజయ్, మీసేవ నిర్వాహకులు చిట్యాల రోజా, చిడెం సాయి ప్రకాష్, చిట్యాల చక్రి తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు : పీఏసీఎస్ చైర్మెన్

నవతెలంగాణ-మల్హర్‌రావు



రైతులు దళారులను ఆశ్రయించొద్దని,పండించిన వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ రామారావు సూచించారు. మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వెల్మలపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇ బ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు చర్యలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్తయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ మల్కా రాజేశ్వర్‌రావు, మంథని మార్కెట్ డైరెక్టర్ దేవరనేని రాజేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వేతనం వెంటనే వచ్చేలా చూడాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ -మహాముత్తారం

మండల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ కూలీల వేతనాలు వెంటనే వచ్చే విధంగా చూడాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. మంగళవారం టెక్నికల్ అస్టెంట్లు, ఈసీ, ఏపీఓ, కంప్యూటర్ ఆపరేటర్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. ప్రతి గ్రామంలో 50 మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో నర్సరీకి కవర్ బ్యాగులు పంపిణీ చేశారని, వెంటనే బ్యాగులలో ఎర్ర మట్టి నింపి విత్తనాలు నాటడానికి సిద్దంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏపీఓ మోరె కుమారస్వామి, ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

సంక్రాంతిలోగా మేడారం జాతర పనులన్నీ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -ములుగు/తాడ్వాయి





మేడారం జాతర కు సంబంధించి చేపట్టిన శాశ్వత పనులన్నీ సంక్రాంతి లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం తాడ్వాయి మండలం లోని మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్‌లో ఐటీడీఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్లు పి శ్రీజ, డి వేణుగోపాల్, ములుగు ఎస్పీ ఎన్ రవీందర్‌తో కలసి సంబంధిత శాఖ అధికారులు, గిరిజన సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. మేడారంలోని చిలకలగుట్ట, జంపన్న వాగు, ఆదివాసీ మ్యూజియం, బస్టాండ్ ఏరియా, కొంగల మడుగు జాతరకు జన సందోహం ఉండే ప్రదేశాలను, తదితర పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం మహా జాతర పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. పనుల పురోగతి పై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని అన్నారు. విధులు కేటాయించబడిన ఎఇ, డిఇలు మేడారంలోనే ఉండి, పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి శాఖకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. మేడారం మహా జాతరకు సుమారు కోటి యాభై లక్షలమంది ప్రజలు రానున్నట్లు అంచనా ఉందని, ప్లాస్టిక్ ఫ్రీ మేడారం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ములుగు వ్యాపారులు, మేడారంలో వ్యాపారం చేసుకొనే వారికి ముందుగానే అవగాహన కల్పించాలని, ముందే ప్రత్యామ్నాయ వస్తువులు ఎక్కడ దొరుకుతాయి, ఎంతలో దొరుకుతాయి వివరాలు తెలుపుటకు ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామం ఏర్పాటు చేసి, గిరిజన సంస్కృతిని చాటుతామన్నారు. అనంతరం చిలకల గుట్ట నుండి ఊరట్టం మార్గమధ్యలో పార్కింగ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈవో రాజేందర్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ హేమలత, డీపీఓ వెంకయ్య, డీఎంహెచ్ఓ అప్పయ్య, ఏపీవో వసంతరావు, ఆర్ అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక తాసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, తాడ్వాయి వ్యవసాయ శాఖ అధికారి పోలిక జై సింగ్, పీఆర్ డిఈ సదయ్య, గిరిజన సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో ఐటీడీఏ పీఓ విస్తృత పర్యటన

ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరుగు మేడారం మహాజాతర అభివృద్ధి పనులను మంగళ వారం ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ గిరిజన సంక్షేమశాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆదివాసీ మ్యూజియంను దర్శించి మ్యూజియం ఆవరణలో గ్రౌండ్ లెవలింగ్ పనులు చేపట్టాలని గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏను ఆదేశించారు. మ్యూజియం పక్కన ఆదివాసీ ఇలవేల్పుల నిర్వహణ కోసం స్థలాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తదనుగుణంగా ప్రతిపాదనను సమర్పించాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఐటిడిఏను ఆదేశించారు. గిరిజన మ్యూజియం పక్కనే ఉన్న యాంఫీ థియేటర్‌ను పరిశీలించి లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం మేడారం జాతరకు సంబంధించి నీటిపారుదల పనులు జంపన్నవాగు, రెడ్డిగూడెం వైపు, చిలుకలగుట్ట వైపు ఉన్న స్నాన ఘాట్ల మరమ్మతులు, క్రాస్ బండ్‌ల ఏర్పాటు, ఇసుక పోగుల తొలగింపు, పాత ఇంకుడు గుంతల తొలగింపు, మహిళలు దుస్తులు మార్చుకునే గదుల నిర్మాణం తదితర ప్రతిపాదిత నీటిపారుదల పనులను పరిశీలించారు. వాటిని ప్రారంభించి నాణ్యతగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం చిలుకలగుట్ట కాంపౌండ్ వాల్ పై పెయింటింగ్ పనులు, నిర్మాణాల ఫిక్సేషన్‌ను పరిశీలించారు. కాంపౌండ్‌వాల్ లోపల గిరిజన సంక్షేమానికి సంబంధించిన ప్రతిపాదిత పనులను పరిశీలించి, వెంటనే పనులు చేపట్టేలా ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఏపీవో వసంతరావు, ఐటీడీఏ ఈఈ ఎ. హేమలత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ రాజ్‌కుమార్, స్టాటిస్టికల్ ఆఫీసర్ చందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్, నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్, సదయ్య డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూని గెలిపిస్తే.. సీనియర్ కార్మికులతో సేఫ్టీ కమిటీలు నిర్వహిస్తాం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



ఈనెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)ని గెలిపిస్తే సేఫ్టీ కమిటీలను సీనియర్ నాయకులతో నిర్వహిస్తామని రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ అన్నారు. మంగళ వారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-6 గనిలో బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్య క్షుడు నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన హాజరై మాట్లాడారు. కార్మికుల సేఫ్టీ విషయంలో రక్షణ పరికరాలు అందించడంలో యజమాన్యం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలం అయ్యాయని అన్నారు. మార్పు రావాలి సిఐటియు గెలవాలి అనే నినాదంతో డిసెంబర్ 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బందు సాయిలు మాట్లాడుతూ సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.27వేల కోట్లు సింగరేణికి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా లో మాదిరిగా పెర్క్స్ అలవెన్సులు, 250 గజాల ఇంటి స్థలం, రూ.30 లక్షల వడ్డీ లేని రుణం ఇప్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, మహేందర్, శంకర్, ప్రసాద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయం ఓట్లప్పుడు చేసుకుందాం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాజకీయం ఓట్లప్పుడు చేసుకుందామని, అభివృద్ధిలో అందరం పాటు పడదామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలకేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసివేయాలని, అర్హులైన పెన్షన్ దారులకు కొన్ని సంవత్సరాల నుంచి పెన్షన్ రావడం లేదని, సదరం క్యాంప్ లు కూడా ఏర్పాటు చేయడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాటా డుతూ బెల్టు షాపులను మూసి వేయాలని సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. త్వరలోనే అన్ని గ్రామాలల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి కొత్త పెన్షన్లు ఎంపిక చేపడతామని, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులను అందిస్తామన్నారు. 90 రోజులకొకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. జిల్లా కేంద్రంలో 100 పడకల ఆస్పత్రిలో సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీలకతీతంగా మండలాన్ని అన్ని విధాలా సమిష్టి కృషితో అభివృద్ధి చేసుకుందామన్నారు. బస్సులు నడవని గ్రామాలను గుర్తించి రోడ్డు మరమ్మతులు చేపట్టి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు,ఇన్సూరెన్స్ లు లేక చాలా మంది వాహనాలు నడిపి ప్రమాదంలో మరణిస్తున్నారని అలాంటి ప్రమాదాల నివారణకు మండలంలో 15రోజులకోసారి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లైసెన్స్‌లు అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీపీఓ ఆశాలత, పీడీ పురుషోత్తం, సీపీఓ సామ్యెల్, స్పెషల్ ఆఫీసర్ సునీత, తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ కృష్ణవేణి, జెడ్పీటీసీ సదయ్య, పీఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

యంజేపీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఉపాధ్యాయులను సూచించారు. ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారిగా మండల సభకు రావడం పట్ల పలు శాఖల అధికారులు ఎమ్మెల్యేను సన్మానించారు. పలు శాఖల

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



గణపురం : రైతులు పండించిన వరి ధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని సీతారాంపూర్, కొండాపూర్, అప్పయ్యపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ అవకాశం రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఎంపీపీ కావటి రజిత-రవీందర్, సర్పంచులు రామంచ భద్రయ్య, మామిడి రవి, ఎక్స్ ఎంపీపీ రామేశ్వరరావు మాజీ ఎంపీటీసీ మామిడి సారయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు మద్దెల రాజబాబు, పీట్ల రంజిత్, కొడారి రవి, మండల సీనియర్ గొట్టేముక్కుల శ్రీనివాసరావు, ఉపేందర్‌రావు భీంరావ్, కన్నెబోయిన కుమార్, దోమల రాజయ్య, పాశం సర్వేశం,ఎస్టీ సెల్ మండల కార్యదర్శి మేకల పూర్ణచందర్, పిడిశెట్టి దేవేందర్, రమేష్, ఐకేపీ సీసీలు ఇమామ్ బాబా, వివోఏలు రాము, మహేందర్, నిర్వహణ కమిటీ సభ్యులు కృష్ణవేణి, సార లక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | డిసెంబర్ 20, 2023 | www.navatelangana.com

సూరారంలో జ్వర సర్వే కార్యక్రమం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం లోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని హెల్త్ వెల్నెస్ సెంటర్ సూరారం గ్రామంలో మంగళవారం జ్వర సర్వే చేపట్టారు. జ్వరం, దగ్గు లాంటి లక్షణాలుంటే జిల్లా ఆస్పత్రిలో వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్యంను పరిశీలించి ప్రజలకు తగు సూచనలు జాగ్రత్తలు వివరించారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలిన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సత్య నారాయణ, ఏఎన్ఎం కనక దుర్గ, శైలజ, ఆశా వర్కర్లు శ్రీదేవి, సారక్క శారద పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ కళాజాత వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడారు. బ్యాంకు పథకాలపై, లోన్లు, తదితర సామాజిక భద్రతా పథకాలపై పాటల ద్వారా మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కళాజాత బందం సభ్యులు, స్కూల్ హెడ్ మాస్టర్ భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జర్నలిస్టులకు ఇంటిస్థలం, నిర్మాణం కోసం రూ.10 లక్షలు ఇవ్వాలి

- జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్రభుత్వం ఇంటి స్థలాలు,ఇండ్లు నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరు చేయాలని భూపాలపల్లి జిల్లా బిసి సంఘము ఇంచార్జి విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రతి జర్నలిస్టుకు ప్రమాద,బీమా హెల్త్ కార్డు రూ.10 లక్షల ప్రకటించాలన్నారు. కరోనా టైంలో చనిపోయిన జర్నలిస్టులకు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజాప్రతినిధుల ఇండ్లముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.



షిరిడీ సాయిబాబా ఆలయంలో మహెూత్సవ వేడుకలు

హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో మహెూత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఆయన సతీమణి జెడ్పీటీసీ గండ్ర పద్మ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వినయ్ కుమార్ చార్యులు ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

ప్రముఖ రచయిత, కవి, గాయకుడు నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ తండ్రి కి.శే.మిట్టపల్లి నర్సయ్య 9వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మిట్టపల్లి మిత్ర మండలి ఆధ్వర్యంలో చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రేడ్లు, పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప స్నేహశీలి అయినటువంటి మిట్టపల్లి నర్సయ్య మన మధ్యలో లేకపోవడం చాలా బధాకరం అన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తామని మిట్టపల్లి మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ పేర్కొన్నారు. సినీ గేయ రచయిత కవి మిట్టపల్లి సురేందర్ మరెన్నో పాటలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఆస్పత్రి వైద్యులు వివేక్, హెడ్ నర్స్ విజయకుమారి, స్టాఫ్ నర్సులు కట్కూరి రాణి స్వాతి, ఉదయశ్రీ, ఎంఎన్ఓ మహేందర్, రాయిని శ్రీకాంత్ జెట్టి రాజన్న, బొట్ల రాజయ్యచ మిట్టపల్లి మిత్ర మండలి సభ్యులు పుల్ల సదయ్య, పుల్ల శ్రీకాంత్ పుల్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.



క్రీడల గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల

భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాలశాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించబోయే యువజన ఉత్సవాల్లో భాగంగా క్రీడల గోడపత్రికలను ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వేల్పుల రాజ్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో జిల్లాస్థాయి క్రీడల పోటీలను జనవరి 3,4,5,6 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కబడ్డీ, కోకో ,వాలీబాల్, 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్ పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల స్థాయి ఇంటర్ స్థాయి విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు ఈ నెల 26 లోపు 7287920310లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్, శివ, కార్తిక్, సునీల్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 31 వరకు స్కాలర్షిప్ దరఖాస్తుకు గడువు

- జిల్లా షెడ్యూల్ కులాల అభివద్ధి శాఖ అధికారి లక్ష్మన్‌జి

నవతెలంగాణ - ములుగు

జిల్లాలోని అన్ని కళాశాలలలో చదువుతున్న ఎస్సి,ఎస్టీ, బిసి, ఈబిసి, దివ్యాంగా, మైనారిటీ విద్యార్థులు ఫ్రెష్, రెన్యువల్ పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్, ఫీజు రీయంబుర్స్మేంట్ కోసం ఈనెల 31 వరకు http://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభిటబొద్ధి శాఖ అధికారి లక్ష్మన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఫ్రెషర్స్ ఎస్ఎస్సి హాల్ టికెట్ నెంబర్, ఆధార్ కార్డు,కులం,ఆదాయం, బ్యాంకు ఖాతా నెంబర్, స్టడీ సర్టిఫికేట్, సెట్ అలాట్ మెంట్ కాపీ, ఫోటోలు ,మొబైల్ నెంబర్, రెన్యువల్ విద్యార్థులకు ఆధార్ కార్డు, గత సంవత్సరం పాస్ మేమో, బ్యాంకు ఖాతా నెంబర్,అఫిడవిట్, మొబైల్ నెంబర్, స్టడీ సర్టిఫికెట్స్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా యాజమాన్యాలు,హార్డ్ కాపీలు , సంబంధిత కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా బస్సులు నడపాలి

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా బస్సు సర్వీసులు నడపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.సోమవారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కరీంనగర్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుచరిత మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గతంలో ప్రతిరోజు 2 లక్షల 40 వేల మంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తే నేడు ఆ సంఖ్య 3 లక్షల 70 వేలకు పెరిగిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం 60 శాతం వరకు మహిళ ప్రయాణికుల ఆక్యుపెన్సీ ఉందని ఆర్టిసి రీజనల్ మేనేజర్ తెలిపారు.అనంతరం ఆర్టీసీ బస్సు సర్వీసులపై మంత్రి రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు మంథనిలోని గ్రామీణ ప్రాంతాల్లో బస్సు సర్వీసు లేని గ్రామాలకు నూతన సర్వీసులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల విద్యార్థులకు అనుకూలంగా ఉండే విధంగా బస్సు సర్వీసులు నడపాలని మంత్రి ఆదేశించారు.వరుస సెలవులు వస్తున్న నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్సు సర్వీసులు పెంచాలని, అవసరమైన రూట్లలో అదనపు ట్రిప్పులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్.ఎం.లు ఎస్. భూపతి రెడ్డి, సత్యనారాయణ, మంథని డి.ఎం. రాజశేఖరం, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా చదువుల పంట కార్యక్రమం

- జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



పాఠశాలలో ఉపాధ్యాయులు ఇంటింటా చదువుల పంట కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పసర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశంను పరిశీలించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో ఇంటింటా చదువుల పంట అనే కార్యక్రమం అమలు చేయాలని సూచించారు. ఇందుకు ప్రతీ ఉపాధ్యాయుడు వారి స్వంత మొబైల్‌లో స్విఫ్ట్ చాట్ ఆప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని చెప్పారు. తద్వారా ప్రతీ శనివారం మూడు నుండి పదవ తరగతి వరకు గణితం, సామాన్య శాస్త్రం, సాంఘీక శాస్త్రం సబ్జెక్టులలో ఏదైనా ఒక అంశంపై 20 ప్రశ్నలపై సాధన చేయొచ్చన్నారు. విద్యార్థి స్వీయ అభ్యసనంతో స్వీయ ప్రగతి కలుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సరైన సమయంలో రావాలని కోరారు. తొలిమెట్టు కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. పాఠ్య పుస్తకాలు, పాఠ్య ప్రణాళిక లు, వర్క్ బుక్స్ మధ్య అనుసంధానం ఉండాలని చెప్పారు. వారాంతపు పరీక్షలు మాసంతపు పరీక్షలు నిర్వహించి ఫలితాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఆప్‌లో నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సముదాయ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు సమ్మిరెడ్డి కుమార్ బాబు, మాషుఖ్, పాపయ్య సారయ్య కన్నయ్య సి ఆర్ పి భిక్షపతి పాల్గొన్నారు.

సింగరేణి ఎన్నికలు అనుకున్న తేదీనే జరగాలి: ఐఎన్టీయూసీ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం అనుకున్న తేదీనే జరగాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) బలంగా కోరుకుంటుందని భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఐఎన్‌టియుసిలు సింగరేణి ఎన్నికల వాయిదా కోరుతూ కోర్టును ఆశ్రయించాయని మంత్రి శ్రీధర్ బాబు, సంఘం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయనే అసత్య ప్రచారాలు కార్మికులు నమ్మవద్దని అన్నారు. మూడు సంవత్సరాల నుండి ఐఎన్టీయుసి అధినాయకులు నీలం సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్‌లు గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణ కొరకు పోరాడుతున్నట్టు గుర్తు చేశారు. కార్మికులు అధిక సంఖ్యలో చేరడం ఐ ఎన్ టి యు సి గెలుపును ఊహించిన ఇతర సంఘాలు జీర్ణించుకోలేక అసత్య ప్రచా రాలను చేయడం సరికాదన్నారు. అమలుకు సాధ్యం కానీ హామీలు ఇవ్వడం మానుకోవాలని ప్రతిపక్ష కార్మిక సంఘాలకు హితవు పలికారు. ఐఎన్టియుసి మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్, నాయకులు బి మధుకర్ రెడ్డి, బొర్ర రాంబాబు, శనిగరపు శ్రీనివాస్,ఆర్. సమ్మిరెడ్డి కే .నర్సింగరావు ,బి .కుమార స్వామి, మండల శ్రీనివాస్, డి. రాంచందర్, జీల వాసు, కూతురు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకు నిరంతరం పోరాడేది ఏఐటీయూసీ

- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణిలో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాడే ఏకైక కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే -8 గనిలో ఫిట్ సెక్రటరీ ఎల్.శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడారు. ఏఐటీయూసీ గతంలో సాధించిన చట్టాలనే కార్మికులు అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. టీబీజీకేఎస్ గెలిచిన పది గత సంవత్సరాలలో స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించకుండా కార్మిక హక్కులను కాలరాసిందని దుయ్యబట్టారు. ఒక్క తెలంగాణ ఇంక్రిమెంట్ తప్ప చేసింది ఏం లేదని అన్నారు. డిపెండెంట్ ఉద్యోగాలకు కూడా పైరవీలతో కార్మికుల వద్ద డబ్బులు దండుకున్న ఘనత టీబీజీకేఎస్ దే అన్నారు. ఐఎన్‌టియుసి కార్మిక వర్గాలకు గతంలో చేసిందేమీ లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను 4 కోడ్ లుగా విభజిస్తే నోరు మెదపని బీఎంఎస్ కార్మికులకు ఏమి చేస్తుందని ప్రశ్నించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ గెలవడంతో దాని అనుబంధ సంస్థ ఐఎన్టీయూసీలో చేరుతున్న టీబీజీకేఎస్ నాయకులు అక్కడ కార్మికులను మభ్యపెట్టి తిరిగి అధికారంలోకి రావాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 80 ఏళ్ల చరిత్రలో అనేక కార్మిక చట్టాలను,హక్కులను సాధించింది ఏఐటీయూసీ మాత్రమే అన్నారు. ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమ సంఘంను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ కార్మిక సంఘాలలో పనిచేసిన 50 మంది కార్మికులు, నాయకులు ఏఐటీయూసీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎం విజేందర్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ తోట రామ్ చందర్, కుడుదుల వెంకటేష్ , సంఘ శ్రీనివాస్, శ్రీకాంత్, కష్టారెడ్డి, మైన్స్ కమిటీ సభ్యులు పి కష్ణ, ఎండి రఫీ, దేవయ్య సేఫ్టీ కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాస్, జె శంకర్, ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఎమ్మెల్యేలకే గిరిజన సంక్షేమశాఖ కేటాయించాలి

- ఐక్య ఆదివాసీ సంఘాలు

నవతెలంగాణ -తాడ్వాయి



ఆదివాసీ ఎమ్మెల్యేలకే గిరిజన సంక్షేమశాఖ కేటాయించాలని ఐక్య ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేసాయి. మంగళవారం మేడారం ఐటిడిఏ క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఐక్య ఆదివాసీ సంఘాల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆదివాసీ ఎమ్మెల్యేలకే గిరిజన సంక్షేమ శాఖ ఇవ్వాలని ఐక్య ఆదివాసీ సంఘాలు తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తీర్మాన లేఖ పంపనున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి ఆదిమ తెగలకు గిరిజన సంక్షేమశాఖ కేటాయించ లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వలస గిరిజనులకు గిరిజన సంక్షేమ కేటాయించడంతో అభివృద్ధి అగమ్య గోచరంగా మారిందన్నారు. విద్యా, ఉద్యోగాలు ఆదిమ తెగలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదిమ తెగలకు గిరిజన సంక్షేమ శాఖను కేటాయించడం ద్వారా అడవి బిడ్డలకు న్యాయం జరుగుతుందని ఆదివాసీ సంఘాలు లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో తుడుం దెబ్బ నాయకులు పొడెం రత్నం, కొప్పుల రవి, చింత కష్ణ, ఆదివాసీ సేన నాయకులు మడివి సాయిబాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు ఊకె శంకర్, ఆదివాసీ నవ నిర్మాణ సేన నాయకులు కోర్స నరసింహమూర్తి, వాసం నాగరాజు,ముద్దబోయిన రవి, సర్పంచ్ చిడెం బాబురావు, నాయకపోడు సంఘాలు ఆదివాసీ మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ద్రౌపది ముర్ముకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు

నవతెలంగాణ - ములుగు

హైదరాబాద్ లో శీతాకాల విడిదికి వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు సమ్మక్క సారలమ్మ కేంద్ర విశ్వవిద్యాలయానికి చట్ట బద్దత కల్పిస్తూ బిల్లును ఆమోదించిన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది మూర్ము రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సీతక్క మంగళ వారం కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్‌లో రామప్ప కు రాష్ట్రపతి వచ్చిన సందర్భంగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని కోరగా ఇప్పుడు శీతాకాల విడిదికి వచ్చిన సందర్భంగా చట్ట బద్ధత కల్పించిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపారు. 2014 లో రాష్ట్ర విభజన హామీ ప్రకారం ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు నాటి కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, గిరిజన యూనివర్సిటీ కి రూ.889 కోట్లు మంజూరు కాగా పనులు ప్రారంభించి త్వరగా తరగతులు ప్రారంభం అయ్యేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు.



ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ -మహాముత్తారం

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మహముత్తారం బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో కనుకునూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బ్యాంకు పథకాలు, స్కీమ్స్, తదితర లోన్ల గురించి సామాజిక భద్రత పథకాలు, నగదురహిత లావాదేవీలు, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు మేనేజర్ సంతోష్, ఫీల్డ్ ఆఫీసర్ రోహన్, అకౌంటెంట్ సాయిరాం, క్యాషియర్ లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ కుడుముల లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.



అయోధ్య రామయ్య అక్షింతలు ప్రతి ఇంటికి పంపిణీ

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

శ్రీ రామ జన్మభూమి అయోధ్య నుండి శ్రీరాముని అక్షింతలు మంగళవారం ఉదయం ఏటూరునాగారం చేరుకున్నాయి. రామాలయం కమిటీ, ఖండ వ్యవస్థ ప్రముఖ ఆర్ఎస్ఎస్ సంఘ ఆధ్వర్యంలో ఊరేగింపుగా స్వామివారి అక్షింతలను, కరపత్రాలను రామాలయం ఆలయానికి చేర్చి భద్రపరిచారు. 2024 జనవరి 22న అయోధ్యలో శ్రీ సీతారాముల మందిర పునర్ ప్రతిష్టాపన జరగనుండడంతో దేశంలోని అన్ని రాష్ట్రాలకు శ్రీరాముని తలంబ్రాల పంపిణీని కేంద్ర ప్రభుత్వం తలపెట్టింది. జనవరి ఒకటి నుండి 15వ తేదీ వరకు అక్షింతలను ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యచరణ ప్రారంభించనున్నారు. ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు సమన్వయంతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, ఖండ వ్యవస్థ ప్రముఖ ఆర్ఎస్ఎస్ సంగ్ పోదెం రవీందర్ ,దామెర సమ్మయ్య, బొల్లం రజిని కుమార్, వైకుంఠం అర్చకులు సుదర్శన స్వామి, ఎల్లాప్రగడ సూర్యనారాయణ శర్మ, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు ముగ్గుల పోటీలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

ఈనెల 23 సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సేవాధ్యక్షురాలు బళ్ళారి మాధవి శ్రీనివాసరావు హాజరై న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. గెలుపొందిన వారికి 23న జరిగే వేడుకలలో జీఎం బహుమతి ప్రధానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి వనజ వెంకటయ్య, మనీ భాను ప్రసాద్, వాసవి ప్రసాద్ ,రమణి వెంకట రామిరెడ్డి, బి శ్యాంప్రసాద్ డివై పిఎం, కె .ప్రవీణ్ సేవ కోఆర్డినేటర్, జి లక్ష్మి సేవ సెక్రటరీ, సీనియర్ సేవ సభ్యులు కవిత తదితరులు పాల్గొన్నారు.

చలో పార్లమెంటును విజయవంతం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జనవరి 12న జరిగే చలో పార్లమెంటును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కుమార్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎంహెచ్ హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమ్మరి రాజుకుమార్ మాట్లాడుతూ.. దేశంలో విద్యారంగ పరిరక్షణకు, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చదువు, అందరికీ ఉపాధి కల్పించాలని, జాతీయ స్థాయి మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్ రద్దు చేయాలని జనవరి 12న దేశవ్యాప్తంగా 16 విద్యార్థి సంఘాలను కలుపుకొని ఛలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి, జాతీయోద్యమంతో సంబంధం లేని హెగ్డే వార్, విడి సావర్కర్ల చరిత్రను పొందుపరుస్తున్నారని, జ్యోతిష్యం,వాస్తు వంటి అశాస్త్రీయ భావజాలాన్ని ప్రవేశపెడుతున్నారని అన్నారు. ఎన్‌టీఏ సంస్థ ద్వారా జాతీయస్థాయి పోటీ పరీక్షలను నిర్వహించడం ద్వారా విపరీత అధికార కేంద్రీకృతమై విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కనీస నిధులు కేటాయించడం లేదని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బడా, బహుళ జాతి కంపెనీల ప్రైవేటు యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నీరుగార్చే కుట్ర చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ ఉన్న 7800 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్లకు డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వాలని, రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు సరిపడా నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కమిటీ సభ్యులు నరేష్, ఫిరోజ్, ఆది ,శ్రీకాంత్, అబి ,రాజశేఖర్ శ్రీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం | డిసెంబర్ 20, 2023 | www.navatelangana.com

స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న లోకల్ లీడర్లు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ నియోజకవర్గంలో రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు, వార్డు సభ్యులుగా బరిలో దిగడానికి ఇనుగుర్తి మండల కేంద్రంతో పాటు చిన్ననాగారం, కోమటిపల్లి, చిన్న ముప్పారం, అయ్యగారిపల్లి మేజర్ గ్రామ పంచాయతీల్లో లోకల్ లీడర్లు సిద్ధమవుతున్నారు. సర్పంచులు, వార్డు మెంబర్లకు పోటీ చేసే లోకల్ లీడర్లలో ఆయా పల్లెల్లో ఈ రిజర్వేషన్లపై చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన 10 సంవత్సరాలకు ఒకసారి రిజర్వేషన్ల మార్పిడి కొనసాగిస్తారా..? లేక ప్రస్తుతం ఏర్పడిన కొత్త ప్రభుత్వంలో ఏదైనా మార్పు చేసి కొత్త రిజర్వేషన్లను ప్రకటిస్తారా..? అనే అయోమయంలో లోకల్ లీడర్లు తర్జన భర్జనలో ఉన్నారు. సర్పంచ్ ఎన్నికల కోసం సన్నద్ధమవుతున్న స్థానిక లీడర్లు ప్రస్తుతం రిజర్వేషన్ల గురించి టెన్షన్ పడుతున్నారు. సర్పంచ్ కావాలని ఎదురుచూస్తున్న లీడర్లకు రాబోయే ఎన్నికల్లో లోకల్ లీడర్ల భవితవ్యం ఎలా ఉండబోతుందో లీడర్లతో పాటు ప్రజలు కూడా ఇంకా కొన్ని రోజుల వరకువేచి చూడాల్సిందే..!?





మంత్రి సీతక్కను కలిసిన గిరిజనులు

నవతెలంగాణ-గూడూరు

నేలవంచ ఆదివాసీ గుడానికి రోడ్డు సౌకర్యం, ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని హైదరాబాదులో మంగళవారం నేలవంచ గిరిజనులు మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ నేలవంచ గ్రామ ఆదివాసి గిరిజనులు మద్దవాడ గ్రామంలో నుండి నీలవంచకు గత కొన్ని సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు పూర్తి చేయాలని అటవీ శాఖ అడ్డంకులను తొలగించాలని, రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో గిరిజనులు ఇబ్బందులకు కావలసిన పరిస్థితి నెలకొందని తెలిపారు. అలాగే నేలవంచ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. నేలవంచ, దొరవారి తిమ్మాపురం గ్రామ ప్రజలను కలుపుతూ ప్రత్యేక గ్రామపంచాయతీని ఏర్పాటు చేయాలని కోరారు. సీతక్కకు మంత్రి పదవి రావడంతో మొదటిసారి కలిసిన సందర్భంగా బొకే ఇచ్చి నేలవంచ గిరిజనులు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నేలవంచ గిరిజనులు ముత్తి పాపారావు, ఈసం శ్రీను, పునెం నాగేశ్వర్ రావు, ఈసం వీరబద్రం, చీమల నర్సయ్య, కల్తీ బిక్షం, మద్దెల సురేష్, ఎలుగొండ ముత్తయ్య కత్తుల నాగేష్, ఈసం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బీసీ సునామీ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పంజాల యాకేందర్ గౌడ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



అఖిల భారత అత్యంత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గుర్తురు గ్రామానికి చెందిన పంజాల యాకేందర్ గౌడ్ నియమించినట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చీకటి భూపాల్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యాకేందర్ గౌడ్ మాట్లాడుతూ బీసీల ఐకృతతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఆ దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని, ప్రధాన పార్టీలు బీసీలను ఓటర్లుగానే చూస్తున్నాయే తప్ప వారికి జనాభా దామాషా ప్రకారం ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం లేదన్నారు. జనాభాలో బీసీల వాటా అత్యధికమని, వెనుకబడిన తరగతులకు అధికారం, ఆత్మగౌరవం, కోసం వెనుకబడిన తరగతుల ప్రజల సునామీ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు భూపాల్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ పోలీస్ స్టేషన్‌ను తొర్రూర్ డిఎస్‌పి జి.వెంకటేశ్వర బాబు తనిఖీ చేసి స్టేషన్ రికార్డులను, కేసు ఫైళ్లను పరిశీలించారు. కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, పట్టణంలో ట్రాఫిక్‌ను నియంత్రించాలని, త్రిబుల్ రైడింగ్ వెళ్లే వారిపై కేసులు పెట్టాలని సూచించారు. సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొర్రూర్ మండలంలో ఏలాంటి సంఘటనలు జరగకుండా విజయవంతంగా ఎన్నికలలోవిధులు నిర్వ హించిన సిఐ, ఎస్ఐ, సిబ్బందిని ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర బాబు అభినందించారు.



ప్రభుత్వ ఉపాధ్యాయుని భూమి లాక్కోవాలని యత్నం..?

- **లబోదిబోమంటున్న గిరిజన రైతులు...!**

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి రెవెన్యూ గ్రామం పర్కల జాల తండకు చెందిన గిరిజన లంబాడి రైతులకు ఒక వింత సమస్యతో లబోదిబో మొత్తుకుంటున్నారు.ఈఘటనపై మంగళవారం గిరిజన రైతు శ్రీనివాస రాథోడ్ మాట్లాడుతూ తండాలో గిరిజన రైతులు తమ తాత ముత్తాతల నుండి తమకు సంక్రమించిన భూముల్లో 30 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకొని బతుకుతున్న భూములు తమవి కావు అని తెలిసి లబోదిబో అని మొత్తుకుంటున్నారు. గ్రామంలో కొందరు దళారులు రెవెన్యూ రికార్డులు సరిగా లేని వాటిని గమనించి తమ పేర్ల పై పట్టాలు చేయించుకొని బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం రైతుబంధును తీసుకోవడం జరుగుతుందని, దాంతో తమ పేరు పైన పట్టా ఉందని రైతుబంధు తమకే వస్తుందని కొందరు పంచాయతీ పెద్ద మనుషులతోటి పంచాయతీలు పెట్టిస్తూ పోలీస్‌స్టేషన్ వెళ్ళి ఉల్టా మాదిరిగా వెళుతున్నారు. ప్రస్తుతం నిలుకుర్తి రెవెన్యూ గ్రామం సర్వేనెంబర్ 113లో బానోతు శ్రీనివాస్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన తండ్రి నుంచి తనకు సంక్రమించిన 20 గుంటల భూమిని 1999 నుండి సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే భూమి తనదేనంటూ వారి చిన్నాన్న కుమారుడు బానోతు కొండయ్య భూ తగాదాలకు పంచాయతీలకు తెరలేపాడని ఆయన పేర్కొన్నారు.సర్వేనెంబర్ 113లో బానోతు లక్క కుటుంబానికి ఉండవలసిన భూమి ఆయన పేరున లేదు. అలాగే వారి పేరున 108 సర్వే నెంబర్లు ఉండవలసిన దానికంటే రెండు ఎకరాలు ఎక్కువగా ఉన్నదన్నారు. అలాగే తండాలో చాలా మంది రైతులు తాము వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగిస్తున్న భూములు తమ పేరున లేకపోవడం గమనించి లబోదిబోమని మొత్తుకుంటున్నారు. కావున గ్రామ రెవెన్యూ అధికారులు క్షేత్ర పర్యటన పరిశీలించాలని అందులో దొర్లిన వాస్తవ రైతులను దళారీ రైతులను గుర్తించాల్సిందిగా రైతులు వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకొని వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మాతాత సామ్యా నాయక్‌కి ఈరియా నాయక్ మేగ్యానాయక్, బొజ్జ నాయక్ అనే ముగ్గురు కుమారులు వారి ఆస్తులను పంచుకొని ఎవరికి వారు బతుకుతూ తిరిగి వారి కుమారులకు వారి ఆస్తిని పంచివగా వాటిపై మేము అన్నదమ్ములం 1999లో చివరిసారిగా పంచాయతీ పెట్టుకొని పంచుకొని సమానంగా పంచుకున్నట్టుగా పెద్ద మనుషుల సమక్షంలో కాగితం రాసుకొని ఆ రోజు నుంచి ఎవరికి వారు బతుకుతున్న సందర్భంలో కొండయ్య భూమి తగాదాలు సృష్టించాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరూ తాము చేసుకుంటున్న భూమి ఒకటి తమ పేర్ల మీద పట్టాలలో ఉన్న భూములు వేరేగా ఉన్న విషయాన్ని తెలుసుకొని భయాందోళన గురి అవుతున్నారని వారందరికీ జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే న్యాయం చేయాలని తెలిపారు. అలాగే ఈ 113 సర్వే నెంబర్ విషయంలో కొండయ్యకు ఎటువంటి సంబంధం లేదని ఈ భూమి 30 ఏళ్లుగా మేమే సాగు చేసుకుంటున్న విషయం తండవాసుల అందరికి తెలుసునని బహిరంగ విచారణకు సైతం సిద్ధమని తెలిపారు. దీని గురించి పంచాయతీ పెద్ద మనుషుల దగ్గర పాబతి (ఎకరానామ) పెట్టుకుని పంచాయతీ నడుస్తున్నప్పటికీ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు.



న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోనీ అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలువురు గర్భిణీలకు వైద్యాధికారి యమునా న్యూట్రిషన్ కిట్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారి యమునా ప్రభుత్వం అందజేస్తున్న న్యూట్రిషన్ కిట్లను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది సూచనలు తప్పక పాటించాలన్నారు. గర్భిణీలు న్యూట్రిషన్ కిట్లను వినియోగించడం వల్ల జరిగే ప్రయోజనాల గురించి అవగాహన పెంపొందించారు.



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రమోషన్ పొంది బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు యాదగిరి, కోట్య, మల్లారెడ్డి, సోమయ్య(బయోసైన్స్)లను కనకయ్య అధ్యక్షతన మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 8 సంవత్సరాలు విద్యార్థులకు విద్య నేర్పిన గురువుల సేవలను కొనియాడారు. తాళ్లపూసపల్లి వారిసేవలకు రుణపడి ఉంటుందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రులకు, ఊరికి పేరు తేవాలని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రతీ ఉపాధ్యాయునికి బదిలీ తప్పదని నవీన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నరేష్ కుమార్, శ్రీనివాస్, గోపికృష్ణ, జావిదుల్ల బేగ్, కుమారస్వామి, భార్గవి,రమేష్, ఫాహిం, నసిరుద్దీన్, పద్మ పాల్గొన్నారు.

సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్

- **భయాందోళనలో గ్రామల ప్రజలు**

నవతెలంగాణ-చిన్నగూడూరు



ఇసుక ట్రాక్టర్లు అతివేగం.. ఆపై సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లు. రోడ్డుమీదికి రావాలంటేనే భయపడుతున్న గుండంరాజుపల్లి, పగిడిపల్లి గ్రామాల ప్రజలు. పిల్లలు పాఠశాలకు వెళ్లేటప్పుడు, ఇంటికి వచ్చేటప్పుడు రోడ్డు పక్కన నడుచుకుంటూ రావాలన్న దాటాలన్న ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా పోవడంతో తల్లి దండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లి ఆకేరువాగు నుండి అక్రమార్కులు ఏలాంటి పరిమితులు లేకుండానే జిల్లా కేంద్రానికి, ఖమ్మం జిల్లా, ఇతర గ్రామాలకు ఇసుకను అక్రమ రవాణా రాత్రింబవళ్లు తరలిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం గుండంరాజుపల్లి శివారు మూల మలుపులో ఇసుక ట్రాక్టర్ అతివేగంగా ఎదురుగా వస్తున్న బైక్‌ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఒకరు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. అదేవిధంగా పందులు, పశువులు కూడా మృతి చెందిన సంఘటనఉ ఉన్నాయి. అప్పట్లో గ్రామాల మధ్య పోలీసులు బారీకేడ్లు ఏర్పాటు చేయడంతో వేగం తగ్గడంతో కొంత ఉపశమనం ఏర్పడింది. అదేవిధంగా ఇప్పుడు కూడా బారీకేడ్లు ఏర్పాటు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

డోర్నకల్ అధ్యక్షులుగా ఫాస్టర్ రామడుగు మహేందర్

నవతెలంగాణ-మరిపెడ



నియోజకవర్గ అన్ని మండలాల దైవ సేవకులు డోర్నకల్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా పాస్టర్ రామమడుగు మహేందర్‌ను రెండవసారి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనం తరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకుంటారని,ప్రస్తుతం గ్రామ గ్రామాన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. నవంబర్ 25 నుండే క్రిస్మస్ సంబరాలకు క్రైస్తవ సోదరులు సిద్ధమవుతున్న పరిస్థితి ఉందని,ఏ ప్రార్థన మందిరం చర్చిలో చూసిన భక్తి భావం ప్రజ్వారిల్లుతూ, క్రైస్తవ సోదరులు మానవతా భావనతో వెలుగుతున్న పరిస్థితి ఉందన్నారు. మానవత్వము దయాగుణం వంటి లక్షణాలను మానవళికి పరిచయం చేసేందుకే ఏసుప్రభువు జన్మించారని అందరూ విశ్వసిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే క్రిస్మస్ పర్వదినాన్ని డిసెంబర్ 25వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఆయా ప్రార్థన మందిరాల కమిటీ సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారన్నారు. క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలకు తమ ఇంటిని ఎంతో అందంగా రూపొందించుకొని క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారన్నారు. క్రైస్తవులకు ఎంతో అత్యంత ముఖ్యమైన పండగగా కూడా జరుపుకోవడం జరుగుతుందన్నారు. నా ఎన్నికకు సహకరించిన దైవ సేవకులు పాస్టర్ లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు పాస్టర్‌లు భాస్కర్, చార్లెస్ చారి, జే డేవిడ్, కృపానందం, దేవ సహాయం, అబ్రహం, మత పెద్దలు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఇందిర

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ బొట్ల భాస్కర్ మాతృమూర్తి మరణించగా వారిని వారి కుటుంబ సభ్యులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనాపూర్ ఇన్చార్జి సింగపురం ఇందిరా మంగళవారం రాత్రి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు బిట్ల బాబు, మండల నాయకులు సదానందం, అనుబంధ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

